జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 146 | హైదరాబాద్, ఆగష్టు 09 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## దేశానికే ఆదర్శంగా..

# ఆదివాసీ అభివృద్ధి కార్యాచరణ

### కుమ్రం భీం ఆశయాలను అమలు చేసి చూపించాం..

### జంగల్‌ను కాపాడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే..

### ప్రజాస్వామ్యంలో ఆదివాసీ బిడ్డలు భాగస్వామం..

### ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్ : ఈ నెల 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ఆదివాసీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అడవినే నమ్ముకుని జీవించే నిష్కల్మశ హృదయులైన ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వున్నదని సీఎం కేసీఆర్ ఉద్ఘాటించారు. దేశానికే ఆదర్శంగా ఆదివాసీ అభివృద్ధి కార్యాచరణను అమలు చేస్తున్నామన్నారు. ఈ దిశగా స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్ల కాలంగా అమలు చేస్తున్న పలు పథకాలు విజయవంతంగా అమలవుతూ వారి జీవితాల్లో గుణాత్మక మార్పుకు దోహదం చేస్తున్నాయని సీఎం వివరించారు.

**కుమ్రం భీం ఆశయాలను అమలు చేసి చూపించాం..**

జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాడిన నాటి ఆదివాసీ ఆత్మగౌరవ పోరాట యోధుడు కుమ్రం భీం ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి చూపిందని కేసీఆర్ తెలిపారు. అడవిలో మారుమూలన వున్న గోండు గూడాలకు, గిరిజన తండాలకు కూడా మిషన్ భగీరథతో తాగునీరును, కాళేశ్వరం తదితర ప్రాజెక్టులు, మిషన్ కాకతీయతో సాగునీరు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను అందిస్తూ 'జల్' నినాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిజం చేసిందని సీఎం అన్నారు.

**జంగల్‌ను కాపాడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే..**

అడవులను పునరుజ్జీవింప చేసే కార్యక్రమాలను చేపడుతూ, అటవీ భూములను రక్షణకు పకడ్బందీ చర్యలు చేపడుతూ.. దేశానికే ఆదర్శంగా 'జంగల్'ను కాపాడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కేసీఆర్ పేర్కొన్నారు. అదే సందర్భంలో ఆదివాసీ గిరిజనుల 'జమీన్' హక్కును కాపాడుతూ అడవిని నమ్ముకుని పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసీ గిరిజన రైతులకు పోడు పట్టాలందించామని సీఎం తెలిపారు. (మిగతా 2లో..)

## ఓట్ల కోసం మందు పోయను..

# పైసలు పంచను..

### మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



రాజన్న సిరిసిల్ల : ఓట్ల కోసం నా జీవితంలో మందు పోయలేదు.. పైసలు పంచలేదు. వచ్చే ఎన్నికల్లోనూ మందు పోయించను.. పైసలు పంచను. మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటాను అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్‌లో బీసీ బంధు పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఓట్ల కోసం విపక్ష నేతలు వచ్చినప్పుడు ప్రజలు నిలదీయాలి. 50 ఏండ్లుగా చేయలేని వారు ఇప్పుడేం చేస్తారని నిలదీయాలి. ఓట్ల కోసం వచ్చినప్పుడు ప్రజలు చైతన్యం ప్రదర్శించాలి. పని చేసే ప్రభుత్వాలను ప్రజలు కాపాడుకోవాలి. ఓట్ల కోసం మందు పోయించి, పైసలు పంచేవారిని నమ్మొద్దు. ఓట్ల కోసం నా జీవితంలో మందు పోయలేదు.. పైసలు పంచలేదు. వచ్చే ఎన్నికల్లోనూ మందు పోయించను.. పైసలు పంచను. మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటాను. మందు పోయించి.. పైసలు పంచే చిల్లర రాజకీయం చేయను. ప్రజలందరికీ అండగా ఉండే బాధ్యత నాది. కేసీఆర్ సీఎంగా ఉన్నంత వరకు రాష్ట్రానికి డోకా లేదు. సెప్టెంబర్‌లో సిరిసిల్లలో మెడికల్ కాలేజీని సీఎం ప్రారంభిస్తారని కేటీఆర్ తెలిపారు.

**సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం..**

సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. శతాబ్దాలుగా అత్యంత అట్టడుగున ఉన్నది దళితులు. దళితుల అభివృద్ధి కోసం రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నాం. బీసీ, ఎంబీసీల్లోని 14 కులవృత్తులు చేసుకునేవారికి రూ. లక్ష సాయం అందిస్తున్నాం. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెలలో 600 మంది లబ్దిదారులకు రూ. లక్ష చొప్పున సాయం చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి నెల నియోజకవర్గానికి 300 మందికి రూ. లక్ష చొప్పున సాయం ఇస్తామన్నారు. జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 10 వేల మందికి లక్ష సాయం తప్పకుండా అందించి తీరుతాం. (మిగతా 2లో..)

# బీజేపీ నయా వ్యూహం..

### జాతీయవాద అంశాలతో ప్రజల్లోకి..



హైదరాబాద్, : నాలుగు నెలల్లో అసెంబ్లి ఎన్నికలు, ఆ తర్వాత ఆరు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండడంతో బీజేపీ నయా వ్యూహాన్ని సిద్ధం చేసింది. జాతీయవాద అంశాలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. జాతీయవాద అంశాలను ప్రజల్లో మరీముఖ్యంగా యువతరాన్ని ఆకట్టుకునేవిధంగా ప్రస్తావిస్తూనే స్థానిక సమస్యలను కూడా లేవనెత్తాలని భావిస్తోంది. జాతీయవాద అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం వెనక యువత ఓట్లను కొల్లగొట్టడమే కాషాయ పార్టీ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ వ్యాప్తంగా ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్యనే ఎక్కువ. తెలంగాణలో మొత్తం 3కోట్ల 03లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి ఓటరు ఎన్‌రోలింగ్ జాబితాలో దాదాపు 4లక్షల మంది 18-19 సంవత్సరాల వయసు ఉన్న కొత్త ఓటర్లు చేరుతున్నారు. మొత్తం ఓటర్ల లో యువ ఓటర్ల సంఖ్య కోటికిపైనే ఉంటుందని , ప్రతీ ఎంపీ , అసెంబ్లి సెగ్మెంట్‌లో వీరి ఓట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని బీజేపీ అంచనా వేస్తోంది.ఈ నేపథ్యంలో యువత ఓట్లను పొందాలంటే జాతీయవాద అంశాలపై వరుస కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వాన్ని బీజేపీ అధిష్టానం ఆదేశించింది. అందులో భాగంగా ఈ సారి ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకుని వరుసగా జాతీయవాదాన్ని తట్టిలేపే కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. అమరవీరుల స్మరణార్థం దేశ వ్యాప్తంగా మేరా మిట్టి - మేరా దేశ్ (నేను పుట్టిన నేల - నను కన్న దేశం) కార్యక్రమంతోపాటు ఆగస్టు 14న భారతదేశ విభజనను నిరసిస్తూ దేశ విభజన గాయాల సంస్మరణ ది నర్ ను పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించింది. మేరామిట్టి- మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో ఆగస్టు 15 వరకు వరుస కార్యక్రమాలను బీజేపీ రాష్ట్ర నాయకత్వం నిర్వహించనుంది. అధిష్టానం ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి జిల్లాకు , ప్రతి అసెంబ్లి నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఇద్దరేసి కో.ఆర్డినేటర్లను నియమించింది. ఇప్పటికే ఈ కార్యక్రమ నిర్వహణపై రాష్ట్ర స్థాయిలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన వర్క్‌షాప్ కూడా జరిగింది. (మిగతా 2లో..)

# మోదీ ఎందుకు మణిపూర్ వెళ్లలేదు: గౌరవ్ గగోయ్




న్యూఢిల్లీ: లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రారంభమైంది. మూడు రోజుల పాటు చర్చ కొనసాగనున్నది. మణిపూర్ అంశంపై ప్రధాని మోదీ మౌనం వహించారని విపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఇవాళ చర్చ మొదలుపెట్టారు. కాంగ్రెస్ పార్టీ నేత గౌరవ్ గగోయ్ ఆ చర్చను ప్రారంభించారు. నిజానికి ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ చర్చను ఆరంభిస్తారని ఆశించినా.. ఆయన ముందుగా ఆ అంశంపై మాట్లాడలేదు.గౌరవ్ గగోయ్ మాట్లాడుతూ.. తప్పనిసరి పరిస్థితుల్లో అవిశ్వాస తీర్మానాన్ని తీసుకురావాల్సి వచ్చిందని, ఇది సంఖ్యా బలానికి చెందిన విషయం కాదు అని, మణిపూర్‌కు న్యాయం చేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు. (మిగతా 2లో..)



### 16 నుంచి మైనార్టీ బంధు నిధులు :హరీష్ రావు

హైదరాబాద్ : మైనార్టీల సంక్షేమంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సాయం కార్యక్రమాన్ని అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. మొదటి దశలో భాగంగా ఎంపిక చేసిన 10 వేల మంది లబ్ధిదారులకు ఈ నెల 16 నుండి లక్ష రూపాయల చెక్కుల పంపిణీ ప్రారంభించాలని ఆదేశించారు. ఈ మేరకు నిధులను ఆర్థిక శాఖ విడుదల చేసినట్లు వెల్లడించారు..

### బాసర ట్రిపుల్ ఐటీలో మరో విద్యార్థి ఆత్మహత్య




బాసర :ట్రిపుల్ ల్ ఐటీలో మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. PUC 1 విద్యార్థి జాదవ్ బబ్లు హాస్టల్ గదిలో ఉరివేసుకొని బలవన్మరణం చెందాడు.. జాదవ్ సంగారెడ్డి జిల్లాలకు చెందిన విద్యార్థి.. అతని సోదరుడు కూడా అదే ట్రిపుల్ ఐటిలో చదువుతున్నాడు.. అధికారులు బబ్లు బౌతికకాయాన్ని బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు తెలియల్సి ఉంది.



## ఆదివాసీ అభివృద్ధి కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

4 లక్షలకు పైగా ఎకరాల పోడు భూమిని 1 లక్షా యాభై వేలమంది ఆదివాసీలకు పట్టాలు అందించిన దేశంలోనే అతిపెద్ద మూడో రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. అందరితోపాటు వారికి కూడా రైతుబంధు, రైతుబీమా పథకాలను వర్తింపచేస్తూ ఆదివాసీ గిరిజన రైతు కుటుంబాల వ్యవసాయానికి అండగా నిలిచామన్నారు కేసీఆర్.

**ప్రజాస్వామ్యంలో ఆదివాసీ బిడ్డలు భాగస్వామం..**

'మావ నాటే మావ రాజ్' అనే ఆదివాసీల ప్రజాస్వామిక ఆకాంక్షను సాకారం చేస్తూ 2471 గూడేలను, తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడమే కాకుండా అంతే సంఖ్యలో గిరిజన, ఆదివాసీ బిడ్డలను ప్రజాస్వామిక అధికార వ్యవస్థలో భాగస్వాములను చేశామని సీఎం తెలిపారు.

**ఆదివాసీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు..**

అదే సందర్భంలో విద్యా ఉద్యోగ రంగాల్లో ఆదివాసీ గిరిజనుల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు వారికి 10 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు సీఎం. హైదరాబాద్ నట్టనడుమ బంజారా హిల్స్‌లో కోట్లాది రూపాయల విలువైన కుమ్రం భీం, సంత్ సేవాలాల్ పేర్లతో ఆత్మగౌరవ భవనాలను నిర్మించి ఇచ్చామని కేసీఆర్ తెలిపారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ వారికి ఉన్నత ప్రమాణాలతో కూడిన గురుకుల విద్యను, విదేశీ విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుదన్నారు.

**ఆదివాసీ, గిరిజన జాతరలను అధికారికంగా నిర్వహిస్తున్నాం..**

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుంటూ వారి పండుగలైన సంత్ సేవాలాల్ జయంతి, కుమరంభీం జయంతి, వర్ధంతులు, భౌరాపూర్ జాతర, కేస్లాపూర్, నాగోబా, జంగుబాయి జాతర, నాచారం జాతరలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని కేసీఆర్ తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణ సత్ఫలితాలనిస్తున్నదని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామని సీఎం స్పష్టం చేశారు.

## మోదీ ఎందుకు మణిపూర్ వెళ్లలేదు: గౌరవ్ గగోయ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంపై అవిశ్వాసాన్ని వ్యక్తం చేయడం కోసమే తాము తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మణిపూర్ కోసం ఈ తీర్మానం తెచ్చామని, మణిపూర్‌కు న్యాయం జరగాలన్నారు.పార్లమెంట్‌లో మాట్లాడరాదు అని ప్రధాని మోదీ మౌనవ్రతం చేపట్టారని, ఆయన మౌనాన్ని బ్రేక్ చేసేందుకే ఈ తీర్మానాన్ని తీసుకువచ్చామన్నారు. ఆయన్ను మూడు ప్రశ్నలు అడగాలని ఉందని, ఇప్పటి వరకు ఆయన ఎందుకు మణిపూర్‌ను విజిట్ చేయలేదని, 80 రోజుల తర్వాత ఆ అంశంపై కేవలం 30 సెకన్లు మాట్లాడారని, ఎందుకు ఆయన ఇంత సమయాన్ని తీసుకున్నారని, మణిపూర్ సీఎంను ఎందుకు ఇంత వరకు తొలగించలేదని గౌరవ్ గగోయ్ ప్రశ్నించారు.ఈ అంశంపై మాట్లాడేందుకు భారత రాష్ట్ర సమితికి 12 నిమిషాల సమయాన్ని కేటాయించారు. బీజేపీకి 6 గంటల 41 నిమిషాలు కేటాయించారు. చర్చకు మొత్తం 16 గంటల సమయం కేటాయించారు. దాంట్లో కాంగ్రెస్ పార్టీకి గంటా 9 నిమిషాలు కేటాయించినట్లు తెలుస్తోంది.

## బీజేపీ నయా వ్యూహం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి తరుణ్‌చుగ్, పార్టీ రాష్ట్ర ఎన్నికల్ ఇన్‌చార్జి ప్రకాష్ జవదేకర్ తదితర ముఖ్యనేతుల హాజరయ్యారు. గ్రామీణ స్థాయి నుంచి పట్టణం వరకు అన్ని వర్గా లప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి వెళ్లి దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, వీర సైనికులకు నివాళులు అర్పించనున్నారు.మొత్తం అయిదు దశల్లో పోలింగ్ బూత్‌స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో , రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించనుంది. ప్రతీ గ్రామం, పట్టణం నుంచి మట్టిని సేకరించి ఆగస్టు 15నాటికి ఢిల్లికి పంపించనున్నారు. అక్కడ దేశ వ్యాప్తంగా సేకరించిన మట్టితో అమరవీరుల స్మృతి వనాన్ని నిర్మించనున్నట్లు బీజేపీ ప్రకటించింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరంగా యాత్రను రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో నిర్వహించాలని బీజేపీ నాయకత్వం నిర్ణయించింది. 13, 14 తేదీల్లో రాష్ట్రంలోని పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసేలా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలవాలని బీజేపీ నిర్ణయించింది.

**ఆగస్టు 14న దేశ విభజన గాయాల సంస్మరణ దినం**

ఇక దేశం ఇండియా–పాకిస్థాన్ గా విడిపోయిన సమయంలో చోటు చేసుకున్న మారణకాండను నిరసిస్తూ పలు కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా, తెలంగాణలోని ప్రతీ మారుమూల పల్లెలోనూ నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆగస్టు 14న విభజన గాయాల సంస్మరణ దినం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లాస్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా కమిటీలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామానికి వెళ్లి జాతీయ జెండాలను ఎగురవేయడం, దేశ విభజన సమయంలో చోటు చేసుకున్న మారణకాండపై వక్తల ద్వారా ప్రసంగాలు ఇవ్వడం, దేశ విభజన గాయాలకు చెందిన ఫోటోలు, ఫిల్మ్‌లను, నాటి వార్తా పత్రికల ప్రతులను ప్రదర్శనకు ఉంచనున్నారు. ప్రతీ మండల కేంద్రంలో మేధావులతో సదస్సులు నిర్వహించి దేశ విభజన నాటి మారణకాండను ప్రజలకు వివరించబోతున్నారు.జిల్లా కేంద్రంలో దేశ విభజనకు దారి తీసిన పరిస్థితులు, ఆనాడు చెలరేగిన హింసపై వీడియోలు, డాక్యుమెంటరీలు కూడా ప్రదర్శించనున్నారు. సార్వత్రిక ఎన్నికలనాటికి ప్రతి పల్లెలో జాతీయవాదాన్ని తట్టిలేపుతూ యువతను సంఘటితం చేసేలా బీజేపీ కొత్త వ్యూహాన్ని రూపొందించింది.

# ఇంటిపోరుతో ఎమ్మెల్యే విలవిల

కరీంనగర్, ఆగస్టు 8 :కరీంనగర్ జిల్లా చొప్పదండి సిట్టింగ్ ఎమ్మెల్యేని మారుస్తారా ?.. కొత్త వారికీ అవకాశం ఇస్తారా ?. ఈ అనవయితీ.. గత ఎన్నికల్లో కూడా జరిగింది. ఇప్పుడు కూడా సిట్టింగ్ ఎమ్మెల్యే మారుస్తారనే ప్రచారం జోరుగా సాగుతుంది. అందుకు తగ్గట్టుగానే బీఆర్ఎస్ అసమ్మతి నేతలు రెచ్చిపోతున్నారు. కానీ ఆ ఎమ్మెల్యే మాత్రం నోరు విప్పడం లేదు. రాజీ కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. అసమ్మతి నేతలు మాత్రం.. నో రాజీ అంటున్నారు. చొప్పదండి నియోజకవర్గంలో గత ఎన్నికల్లో అధికారపార్టీ ఎమ్మెల్యేపై అసమ్మతి జ్వాలలైతే కనిపించాయా.. ఇప్పుడూ అదే పునరావృతమైంది. అప్పుడు మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభైతే.. ఇప్పుడు సుంకె రవిశంకర్ వంతు. అంతేకాదు.. బొడిగె శోభ కంటే ఈయన ఏం తక్కువ కాదని బీఆర్ఎస్ అసమ్మతి నేతలు అంటున్నారు. ఎమ్మెల్యే రవిశంకర్‌కు వ్యతిరేకంగా మండలాలవారీగా వర్గాలు తయారయ్యాయి. అంతే కాదు.. తమ అభ్యర్థులుగా కొందరిని తయారుచేసుకుని.. ఈసారి సిట్టింగ్?కు టిక్కెట్ ఇస్తే సహకరించే ప్రసక్తే లేదని తేల్చిచెబుతున్నారు ఎమ్మెల్యే వ్యతిరేక వర్గ అసమ్మతి నేతలు.చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో నిలబెట్టేందుకు ప్రస్తుతం వెలిచాలకు చెందిన యాదగిరి పేరు బాగా వినిపిస్తోంది. ఈయన వెనుక నియోజకవర్గంలోని నాలుగైదు కీలక మండలాల నేతలుండగా.. మరోవైపు కరీంనగర్ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ వంటివారి పేర్లు కూడా తెరపైకొస్తున్నాయి. చొప్పదండి ఎమ్మెల్యేపై వరదల్లాగే ఫిర్యాదులు అధిష్ఠానంకు వెల్లువెత్తడంతో.. అధిష్ఠానం చొప్పదండిపై కాన్సంట్రేట్ చేసింది. కట్ చేస్తే ఇటీవల కరీంనగర్లోని ఓ హోటల్ వేదికగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలోనే అసమ్మతి నేతలతో కలిసి.. మంత్రి గంగులను కూడా పిలిచి.. మాజీ ఎంపీ, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ తానే పెద్దమనిషిగా ఓ సమావేశాన్ని నిర్వహించారు. ఈ పంచాయితీ తెంపుదామని పిలిస్తే.. మీటింగ్ కాస్తా రచ్చరచ్చగా మారింది. ఇలాంటి సమయంలో ఇలా వ్యవహరిస్తే పార్టీ పరువు పోతుందని.. ప్రతిపక్షాలు దాన్ని ఎన్ క్యాష్ చేసుకునే అవకాశముందని నచ్చజెప్పి అందరినీ పంపించేశారట మాజీ ఎంపీ వినోద్.తాత్కాలికంగా కరీంనగర్ హోటల్ రూమ్ లో చల్లబడినట్టు కనిపించినా.. చాలా కాలంగా సిట్టింగ్ ఎమ్మెల్యే సుంకెపై గుర్రుగా ఉన్న అసమ్మతి నేతల్లో ఉపద్రవంలా పెల్లుబికుతున్న లావా.. ఎన్నికల నాటికి చల్లబడుతుందా అన్నది ఇప్పుడు మరో క్వొశ్చన్ మార్క్..? గతంలో బొడిగె శోభకు టిక్కెట్ రాకుండా అడ్డుకున్న అసమ్మతి నేతలు.. ఈసారి సుంకె విషయంలోనూ సక్సెస్ అయ్యి.. చొప్పదండి అధికారపార్టీ అభ్యర్థి మార్పు ఫార్ములాను కంటిన్యూ చేయగలరా అన్నది ఇప్పుడు మరో చర్చ. ఈ నేపథ్యంలో చొప్పదండికి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారపార్టీ అభ్యర్థెవ్వరనే చర్చ ఊపందుకోవడంతో పాటు.. యాదగిరి వంటి నేతల పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయి. గతంలో శోభకు టికెట్ ఇవ్వకుండా చేసింది అసమ్మతి నేతలే. ఇప్పుడు మళ్ళీ ఆ నేతలే టికెట్ వద్దంటున్నారు. సుంకే రవి శంకర్ మాత్రం.. ఇక తప్పులు జరగవు. కలిసి నడుద్దామని అంటున్నారు. అసమ్మతి నేతలు మాత్రం ఇందుకు ఒప్పుకోవడం లేదు.

## సర్కారీ ఆస్పత్రిలో పెరిగిన ప్రసవాలు



మహబూబ్ నగర్, ఆగస్టు 8:తెలంగాణలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని మంత్రులు, అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. కలెక్టర్లు, వారి భార్యలు, డిప్యూటీ కలెక్టర్, సబ్ కలెక్టర్, ఎస్పీల కుటుంబాల గర్భిణులు సైతం గవర్నమెంట్ హాస్పిటల్ లో పురుడు పోసుకున్నారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రాష్ట్రంలోనే రికార్డు సృష్టించింది. రికార్డు స్థాయిలో ఒకే రోజు 44 మంది గర్భిణులు మహబూబ్ నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ లో ప్రసవించారు. వైద్యులు శనివారం ఒక్కరోజు 44 మంది శిశువులకు పురుడు పోశారు. కాన్పు అయిన గర్భిణులంతా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారేనని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కిషన్ తెలిపారు. 44 మంది ప్రసవాలలో కొందరు గర్భిణులకు నార్మల్ డెలివరీ కాగా, కొందరికి సీజేరియన్ చేసి తల్లి, బిడ్డకు ఏ ప్రమాదం లేకుండా డెలివరీ చేసినట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం కేటీఆర్ కిట్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. కేసీఆర్ కిట్ పథకం తెచ్చిన తరువాత రాష్ట్రంలో గవర్నమెంట్ హాస్పిటల్స్ లో డెలివరీల సంఖ్య భారీగా పెరుగుతోంది. బాలింతలను ఇంటికి తరలించేందుకు అమ్మ ఒడి వాహనాలను సైతం వినియోగిస్తున్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం కింద గర్భిణులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ వంటి మెడిసిన్స్‌ను అందిస్తున్నారు.సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సైతం డాక్టర్లు, వైద్య సిబ్బందికి కీలక సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణులను జాగ్రత్తగా చూసుకోవాలని, సకాలంలో వారికి వైద్యం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణిలకు నార్మల్ డెలివరీలు చేసేందుకు వైద్యులు ప్రాధాన్యత ఇవ్వాలని, అత్యవసరమైతే.. తల్లిబిడ్డలకు ఇబ్బంది అనుకుంటే తప్పా సిజేరియన్ చేయకూడదని గతంలో పలుమార్లు సూచించారు.సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సైతం డాక్టర్లు, వైద్య సిబ్బందికి కీలక సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణులను జాగ్రత్తగా చూసుకోవాలని, సకాలంలో వారికి వైద్యం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణిలకు నార్మల్ డెలివరీలు చేసేందుకు వైద్యులు ప్రాధాన్యత ఇవ్వాలని, అత్యవసరమైతే.. తల్లిబిడ్డలకు ఇబ్బంది అనుకుంటే తప్పా సిజేరియన్ చేయకూడదని గతంలో పలుమార్లు సూచించారు.కేసీఆర్ కిట్ పథకాన్ని 2017 జూన్ 4 వ తేదీ నుంచి అమలులోకి తెచ్చింది. గర్భిణీ స్త్రీల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐఅఖీ కిట్ స్కీమ్ ప్రారంభించింది. గర్భిణీ స్త్రీలు ఈ పథకాన్ని గరిష్టంగా 2 డెలివరీలకు ఉపయోగించుకోవచ్చు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుకు వచ్చి ప్రసవం అయిన మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకోవచ్చు. ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం గర్భిణీలతో పాటు నవజాత శిశువుకు అవసరమైనవి అందించడం. ఈ పథకం కింద గర్భిణీ స్త్రీలు రూ. మూడు దశలలో 12,000. ఒక శిశువు అమ్మాయి అయితే అదనపు రూ. 1000 ప్రభుత్వం అందిస్తుంది. కేసీఆర్ కిట్ లో బేబీకి నూనె, తల్లి, బిడ్డకు ఉపయోగపడే సబ్బులు, హ్యాండ్ బ్యాగ్, చిన్నారికి బొమ్మలు, డైపర్స్, బేబీ పౌడర్, షాంపూ, చీరలు, టవల్, నాప్కిన్స్, బేబీ బెడ్ మొత్తం 16 వస్తువులు ఐఅఖీ ఐమిలో ఉంటాయి.

## స్థానిక సమస్యలే అజెండాగా కాంగీ రేసు

వరంగల్, ఆగస్టు 8 :కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు సిద్ధమైంది. కొత్త వ్యూహాలతో ముందుకు సాగుతున్నది. దీనిలో భాగంగా అసెంబ్లీ సెగ్మెంట్‌ల ఇన్‌చార్జ్‌లకు హైకమాండ్ కీలక ఆదేశాలిచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లోని స్థానిక సమస్యలు, పరిష్కారాలపై ఎక్కువ స్పందించాలని పార్టీ సూచించింది. లోకల్ ఇష్యూస్‌పై ఫోకస్ పెట్టి ప్రజలతో మమేకమయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నది.ఈ మేరకు నియోజకవర్గాల వారీగా కీలక సమస్యలు, పరిష్కార మార్గాలపై నివేదికలు ఇవ్వాలని డీసీసీలు, నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లను టీపీసీసీ కోరింది. అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారీగా స్థానిక అంశాల్లోని ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపగలిగితే జనాల నుంచి మద్ధతు లభిస్తుందని పార్టీ భావిస్తున్నది. ప్రతి నియోజకవర్గంలో రీసెర్చ్ చేసి లాంగ్ స్టాండ్ ఇష్యూస్‌ను పసిగట్టి, అందుకు కారణాలు, చెక్ పెట్టేందుకు ప్రణాళికలు వంటివన్నీ కనుగొనాలని ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జ్ థాక్రే సైతం నేతలకు సూచించారు.ఇక రాష్ట్ర వ్యాప్తంగా కామన్ ఇష్యూస్‌పై స్టేట్ కమిటీలు స్పందించనున్నాయి. ప్రచార కమిటీలు, టీపీసీసీలు, క్యాంపెయిన్ కమిటీలతో పాటు ఇతర అనుబంధ సంఘాలన్నీ రాష్ట్రవ్యాప్తంగా ఉండే ఓవరాల్ సమస్యలపై దృష్టి పెట్టనున్నాయి. అంతేగాక మేనిఫెస్టో, ఇతర హామీలన్నీ ఈ స్టేట్ కమిటీలే ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నాయి. మరోవైపు ఎన్నికల ప్రచార రూట్ మ్యాప్‌లో ఏఐసీసీ, టీపీసీసీ స్టేట్ లీడర్లు, కమిటీ నాయకులు నియోజకవర్గాల్లో వివరిస్తారుఅప్పటి వరకు లోకల్ సమస్యలతో జనాలకు కలుగుతున్న ఇబ్బందులు, ఎమ్మెల్యే వైఫల్యాలను ఆయా అసెంబ్లీ సెగ్మెంట్‌ల కాంగ్రెస్ ఇన్?చార్జ్‌లే ప్రతి ఇంటికీ చేరవేయాలని పార్టీ నొక్కి చెప్పింది. ఎన్నికల క్యాంపెయిన్‌లో మాత్రం నియోజకవర్గం సమస్యలను సెగ్మెంట్‌ల వారీగా హైలెట్ చేస్తూ.. ఓవరాల్ ఇష్యూస్‌ను నార్మల్‌గా వివరించాలని కాంగ్రెస్ ?పార్టీ అంతర్గతంగా తీర్మానించినట్లు పార్టీకి చెందిన ఓ సీనియర్ నేత తెలిపారు. దీంతోపాటు ఎన్నికల ప్రచారం మొదలు కాగానే 'ఒక్క చాన్స్' అనే మరో అస్త్రాన్ని విరివిగా వాడాలని రాష్ట్ర కాంగ్రెస్ ?నాయకత్వం యోచిస్తున్నది. గతంలో అనేక ఎన్నికల్లో ఈ పదం వినియోగించిన పార్టీలకు మంచి ఫలితాలు వచ్చినట్లు సీనియర్? నేతలతో పాటు, రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు వెళ్లేందుకు ఆచితూచి అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగానే ఇన్‌చార్జ్‌లకు ఈ కొత్త విధానం ఫాలో అవ్వాలని హైకమాండ్ సూచించింది. సాధారణంగా పార్టీ ఓవరాల్ మేనిఫెస్టోను మాత్రమే అన్ని చోట్ల ప్రచారం చేసుకుంటూ ఎన్నికలకు వెళితే.. కొన్ని నియోజకవర్గాల్లో జనాల మద్దతు లభించడం లేదని పార్టీ గుర్తించింది. గతంలో జరిగిన ఎన్నికల్లో దీనిపై కాంగ్రెస్ ?స్టడీ కూడా చేసిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఉపఎన్నికలు, సాధారణ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎలక్షన్లలో కామన్ ?విధానం, మేనిఫెస్టోతో వెళ్లడం వలన నష్టం జరిగిందని ఆలస్యంగా గుర్తించింది. ఇతర రాష్ట్రాల్లోనూ అధ్యయనం చేసి ఈ నిర్ణయానికి వచ్చింది. పైగా స్థానిక సమస్యలపై జనాల ఇంట్రస్ట్ కూడా అధికంగా ఉంటుంది. దీంతో ఇక నుంచి 'స్థానిక సమస్యలు ఫస్ట్.. ఓవరాల్, కామన్ ?ఇష్యూస్ నెక్ట్స్' ?అనే విధానాన్ని అనుసరిస్తే అభ్యర్థికి ఎక్కువ మేలు జరుగుతుందని భావిస్తున్నారు. సెగ్మెంట్‌ల వారీగా దృష్టి పెడితే ఎక్కువ సీట్లు సాధించగలమని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్? పార్టీ ఈ విధానాన్నే అవలభించిందని పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## పైసలు పంచను..

(మొదటి పేజీ తరువాయి)

దళితులు, బీసీలకు అందిస్తున్న మాదిరిగానే మైనార్టీలకు కూడా రూ. లక్ష ఆర్థిక సాయం త్వరలోనే అందజేస్తామని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న సాయం తిరిగి కట్టాల్సిన అవసరం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

**కడుపులో ఉన్న బిడ్డ నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు..**

బిడ్డ కడుపులో పడ్డ దగ్గర నుంచి మొదలుకుంటే.. వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. పేదల మీద కేసీఆర్‌కు ఉన్న ప్రేమ ఇతరులకు ఎవ్వరికీ లేదన్నారు. ప్రతి పథకం లబ్దిదారులకు నేరుగా అందుతుంది. ఎవరూ అడక్కున్నా.. ప్రతిపక్షాలు డిమాండ్ చేయకున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు కాపాడుకుంటారని సీఎం కేసీఆర్ చెప్పారు. భర్త చనిపోతే భార్య పేరు మీదికి ఆసరా పెన్షన్ వెంటనే మార్పు చేయాలి. గృహలక్ష్మి పథకం రూ. 3 లక్షలు ఆర్థిక సాయం అందిస్తాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పొత్తులపై సందేహాలు...

విజయవాడ, ఆగస్టు 8 :టీడీపీ, జనసేన పొత్తు లాంఛనమేనని కాసేపు అంటారు. పవన్? వ్యాఖ్యలు కొద్దిసేపు పొత్తును చిత్తు చేసేట్లుంటాయి. కింది స్థాయి కార్యకర్తలు కలిసి పోతున్నట్లు చెప్పుకుంటారు. మరికొన్ని చోట్ల పరస్పరం కత్తులు దూసుకుంటుంటారు. ఈ రెండు పార్టీల మధ్యలో బీజేపీ పెద్దన్న పాత్ర పోషిస్తోంది. టీడీపీతో కలిసేది లేదని బీజేపీ నేతలు చెబుతుంటారు. మరోవైపు చంద్రబాబు, పవన్? ఎవరి పాటికి వాళ్ళు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లోని ఆశావహులకు పొత్తు ఉంటుందో లేదో అర్థంగాక తలలు పట్టుకుంటున్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తల నుంచి నియోజకవర్గ స్థాయి నేతలదాకా పొత్తు అర్థంగాని బ్రహ్మ పదార్థంలా మారింది. ఈ దోబూచులాట ఇంకెన్నాళ్లంటూ ఇరు పార్టీల శ్రేణుల్లో అయోమయం నెలకొంది. తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో పొత్తుల గురించి ఎక్కడా ప్రస్తావించడం లేదు. వారాహి యాత్రకు ముందు ఒకట్రెండు సార్లు పవన్?తో కలిసి చర్చించారు. ఉమ్మడి కార్యాచరణతో పనిచేస్తే కింది స్థాయిలో కార్యకర్తలు కలిసేందుకు మార్గం సుగమం అవుతుందని భావించారు. అందుకు అనుగుణంగానే పవన్? కూడా టీడీపీతో పొత్తు అనివార్యమనే సంకేతాలు ఇచ్చారు. సొంతంగా పోటీ చేసి పార్టీ భవిష్యత్తును త్యాగం చేయలేనని చెప్పుకొచ్చారు. అవసరమైతే బీజేపీతో కటీఫ్? చెప్పేస్తాననేదాకా వెళ్లారు. ఆ తర్వాత పవన్? ప్రధాని మోడీని కలిశారు. అప్పటికీ ఆయన నిర్ణయాల్లో మార్పు రాలేదు.వారాహి యాత్ర నుంచి జనసేనాని వైఖరిలో మార్పు కనిపించింది. పొత్తుల గురించి తానింకా ఆలోచించలేదని స్పష్టం చేశారు. కార్యకర్తలు తనను సీఎం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రెండు సార్లు సీఎంగా అవకాశమిస్తే తానేంటో నిరూపించుకుంటానన్నారు. బీజేపీ?జనసేన కూటమి సీఎం అభ్యర్థిగా పవన్?ను ప్రకటించడానికి కమలనాథులు అంగీకరించడం లేదు. దీంతో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని.. ఎవరికెన్ని సీట్లు వస్తాయో ఆ ప్రాతిపదికన సీఎం ఎవరనేది నిర్ణయిస్తామని పవన్? ప్రకటించారు. బీజేపీ?టీడీపీ మధ్య కూర్చొని చర్చించుకోవాల్సిన అంశాలున్నట్లు కూడా పవన్? వెల్లడించారు.ఈ పరిణామాలన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్న చంద్రబాబు మాత్రం ఎక్కడా నోరు విప్పడం లేదు. బీజేపీ నిజంగా వైసీపీ సర్కారుపై పోరాడాలనుకుంటే చేతల్లో చూపించాలని ఒకే ఒక్కసారి బయటపడ్డారు. ఇప్పటికీ వైసీపీ సర్కారుకు బీజేపీ పెద్దలు వెన్నుదన్నుగానే నిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తునారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్?ఆర్?బీఎంకు మించి అప్పులు చేసిందని పురందేశ్వరి ఆరోపిస్తుంటే.. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్? మాత్రం అబ్బే.. అంతగా అప్పులేమీ చేయలేదని వెనకేసుకొచ్చారు. టీడీపీకి బీజేపీతో కలవాలని ఉన్నా అటు నుంచి ఎలాంటి సంకేతాలు వెలువడడం లేదు. అసలు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పురందేశ్వరిని నియమించింది టీడీపీని దెబ్బతీయడానికేనని తమ్ముళ్లు ఆందోళన చెందుతున్నారు. జనసేన, బీజేపీతో పొత్తు పార్టీ భవిష్యత్తు కు ప్రమాదమని చంద్రబాబును హెచ్చరిస్తున్నారు.పొత్తుల విషయంలో పవన్?, బీజేపీ పెద్దలు ఆడుతున్న గందరగోళం గేమ్? వెనుక అసలు ఉద్దేశం వేరే ఉందని విశ్వసనీయ సమాచారం. ఈ రెండు పార్టీలు పొత్తులో ఎక్కువ సీట్లు దక్కించుకోవడానికే మరింత అయోమయం సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. ఈలోగా ఈడీ, ఐటీ, సీబీఐలాంటి సంస్థలను ఉసిగొల్పి టీడీపీ ఆయువుపట్టు మీద దెబ్బకొట్టే యోచనలో ఉన్నట్లు వినికిడి. ఇలా టీడీపీని మరింత ఆందోళనలోకి నెట్టి పొత్తులను తెరమీదకు తేవాలని కాషాయ పెద్దల ప్లాన్? అయ్యుండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తద్వారా జనసేన, బీజేపీ వీలైనన్ని ఎక్కువ స్థానాలను దక్కించుకొని పోటీ చేయాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ ఎత్తుగడను టీడీపీ ఎలా ఎదుర్కొంటుందనేది వేచి చూడాల్సిందే.

## ప్రజా గాయకుడు గద్దర్ కు బిఎస్పి ఘన నివాళులు



శంకరపట్నం ఆగస్టు 08 ప్రజాపాలన రిపోర్టర్:బిఎస్పి మండల అధ్యక్షుడు దేవునూరి భాస్కర్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారము ప్రజా గాయకుడు, కవి, రచయిత గద్దర్ కు నివాళులు అర్పించారు. బిఎస్పీ జిల్లా ఇంఛార్జి మంద బాలయ్య మాట్లాడుతూ గుమ్మడి విట్టల్ రావు అనే సామాన్యుడు నుంచి గద్దర్ అనే పిలుపు వరకు ఆయన చేసిన ప్రజా పోరాటాలను గుర్తు చేసుకుని నివాళులు అర్పించారు. ఇందులో బిఎస్పి మండల ఉపాధ్యక్షుడు జిడి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి స్వేరో సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్ ను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



మధిర ఆగస్టు 8 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా తాసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన లిసిహెచ్ స్వామిమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసి దుశాలువ తో సన్మానించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు లిసూరం శెట్టి కిషోర్లి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లిదుంప వెంకటేశ్వరలి రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లిధారా బాలరాజులి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లిఅద్దంకి రవికుమార్లి బిసి సెల్ మండల అధ్యక్షులు లిచిలువెరు బుచ్చిరాంలి మండల కాంగ్రెస్ నాయకులు లినిడమానూరి వంశీలి లిఆదిములం శ్రీనివాస్లి పాల్గొన్నారు

## తహాశీల్దారును సన్మానించిన రేషన్ షాప్ డీలర్లు




శంకరపట్నం ఆగస్టు 08 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం తహాశీల్దారుగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సరికొమ్ముల సమ్మయ్యని మండలంలోని రేషన్ డీలర్లు సంఘం అధ్యక్షుడు మొలుగూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రేషన్ డీలర్లకు ఏమైనా సమస్యలు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మార్వో సూచించారు. పరుశురాములు, వెంకటస్వామి, పద్మ, సారయ్య, మహిపాల్, విజయ, రాజు, రమేష్, శ్రీనివాస్, ప్రేమలత, రాజు, రమాదేవి పాల్గొన్నారు.

## గృహలక్ష్మి ఆగస్టు చివరి వరకు పొడిగించాలి

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మానవతారాయ్..**



తల్లాడ, ఆగస్ట్ 8 (ప్రజా పాలన న్యూస్):కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జాప్యం కారణంగా గృహలక్ష్మి దరఖాస్తులను ఈ నెల ఆఖరి వరకు పొడిగించాలిమహిళల పేరు మీద పట్టా ఉంటేనే గృహలక్ష్మి పథకం వర్తింపు నిబంధనను తొలగించి పురుషుని పేరు మీద పట్టా ఉన్నా గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలిగృహ లక్ష్మీ పథకం గడువు పొడిగించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారుగృహ లక్ష్మీ లబ్ధిదారులను మండల రెవెన్యూ అధికారులే ఎంపిక చేయాలిమూడు లక్షల ఆర్థిక సాయం సువ్వలు కూలీల ఖర్చులకు కూడా సరిపోవుగృహలక్ష్మి పథకం ఆర్థిక సాయాన్ని లిఐదు లక్షలకులి పెంచాలని మంగళవారం సాయంత్రం డిమాండ్ చేశారు.

# 130 కాదు... 200



ముంబై, ఆగస్టు 8: వందేభారత్ ఎక్స్‌ప్రెస్ వేగం మరింత పెరగనుంది. ప్రస్తుతం గంటకు 130 కిలోమీటర్ల వేగంతో పరుగెడుతున్న వందేభారత్ ఇకపై 200 నుంచి 220 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనుంది. ఈ మేరకు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ ఐసీఎఫ్ఎల్ ప్రణాళికలు రచిస్తోంది. రైళ్లను ఈ వేగంతో నడపాలంటే అందుకు కొన్ని మార్పులు చేయాల్సి ఉంటుంది. ఈ రైళ్ల నిర్మాణంలో ప్రస్తుతం బరువైన స్టెయిన్‌లెస్ స్టీల్ వాడుతున్నారు. రైలు వేగం పెరగాలంటే తేలికైన అల్యూమినియం వాడాల్సి ఉంటుంది. ఇదంతా కార్యరూపం దాల్చి, ప్రొటోటైప్ రైలు సిద్ధం కావడానికి రెండేళ్ల సమయం పట్టే అవకాశం ఉంది. ఆ తర్వాత కొన్ని రూట్లలో ప్రయోగాత్మకంగా ఈ రైళ్లను ప్రవేశపెడతారు. ఇందుకు తగ్గట్టుగా సిగ్నలింగ్ వ్యవస్థలోనూ మార్పులు చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. మరోవైపు, వందేభారత్ రైళ్లు ప్రస్తుతం తెలుపు, నీలం రంగుల్లో ఉండగా త్వరలో కాషాయ రంగు కూడా కనిపించనుంది. తొలి విడతలో రెండు కోచ్‌లను, ఒక ఇంజిన్‌ను కాషాయ రంగులో ట్రయల్ వర్షన్‌ను సిద్ధం చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి వందేభారత్‌లో స్లీపర్ కోచ్‌లు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఏసీ స్లీపర్‌లో ఒక ఫస్ట్‌క్లాస్, 4 టూటైర్, 11 త్రీటైర్ కోచ్‌లు ఉండనున్నాయి. వీటితో పాటు రైలులో మరో 25 మార్పులు కూడా చోటుచేసుకుంటున్నాయి. సీటు వాలులో మార్పులతోపాటు సీటు మెత్తదనాన్ని అదనంగా మరో 25 శాతం పెంచుతున్నారు. దివ్యాంగుల కోసం వీల్‌చైర్లు, మొబైల్ చార్జింగ్ పాయింట్లు, కాళ్లు పెట్టుకునే స్థలాన్ని విస్తరించడం వంటి మార్పులు తీసుకొస్తున్నారు. అలాగే, ముస్ముందు ఈ రైళ్ల తయారీలో వందశాతం స్వదేశీ సామగ్రినే వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# కనిపించని జీవో 111 రద్దు ఎఫెక్ట్

హైదరాబాద్, ఆగస్టు 8 :ఎప్పటి నుంచో వివాదం నడుస్తున్న జీవో 111ను ఇటీవలే తెలంగాణ సర్కార్ ఎత్తివేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ నిర్ణయం రియల్ రంగంపై ప్రభావం చూపుతుందని? ధరలు తగ్గిపోతాయన్న అభిప్రాయాలు వినిపించాయి. కానీ అందుకు భిన్నంగా తాజాగా కోకాపేట భూముల వేలం ఆల్ టైం రికార్డు సృష్టించింది. కొద్దిరోజుల కింటే 111 జీవో రద్దుకు కేబినెట్ ఆమోదం తెలపటంతో.... 84 గ్రామాల పరిధిలో సంబరాలు మిన్నంటాయి. ఇదే సమయంలో రద్దు నిర్ణయం ఫలితంగా రియల్ ఎస్టేట్ రంగంపై గట్టి ప్రభావం పడిందనే అభిప్రాయాలు వినిపించాయి. భూమల కొనుగోళ్లు, ఫ్లాట్లు, ఇండ్ల కొనుగోళ్ల దూకుడుకు బ్రేకులు పడ్డాయని? మళ్లీ ఎన్నికల తర్వాతే రియల్ రంగం పుంజుకునే అవకాశం ఉందన్న చర్చ వినిపించింది. కానీ అందుకు భిన్నంగా హైదరాబాద్ రియల్ రంగం ముందుకెళ్తోంది. తాజాగా కోకాపేటలో ప్రభుత్వం చేపట్టిన వేలం ప్రక్రియలో ఆల్ టైం రికార్డు ధరలు నమోదయ్యాయి. దీంతో హైదరాబాద్ భూముల ధరలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.జీవో 111ను రద్దు చేసిన తర్వాత? చాలా ప్రాంతాల్లో రియల్ రంగం డీలాపడిపోయింది. ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో ఫ్లాట్ల కొనుగోళ్లు పెద్దగా జరగలేదు. నగరంలోని చాలా చోట్ల నిర్మించిన ఫ్లాట్ల అమ్మకాలు కూడా తగ్గాయి. దీనికితోడు హెచ్ఎండీఏ వేలం వేస్తున్న భూములకు కూడా ఆదరణ తగ్గింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భూముల క్రయ విక్రయాలపై దాదాపు రోజుకు 40 కోట్ల ఆదాయం వస్తే... జీవో 111 ఎత్తివేసిన టైంలో రూ. 20 కోట్లకు పడిపోయిన పరిస్థితి కనిపించింది. అయితే 111 జీవోతో దాదాపు లక్ష ఎకరాల భూమి అందుబాటులోకి రావటంతో?అందరి చూపు 84 గ్రామాల వైపు మళ్లే ఛాన్స్ ఉంటుందని భావించారు. నిర్మాణ రంగంతో పాటు పెట్టుబడుదారులు? ఈ జీవో పరిధిలో పెట్టుబడులు పెడుతారననే అంచనాలు వినిపించాయి.గత కొంత కాలంగా శివారు ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను వేలం వేస్తోంది హెచ్ఎండీఏ. ఫలితంగా భారీగా ఆదాయాన్ని ఆర్జిస్తోంది. పలుచోట్ల గజం ధర లక్ష రూపాయలు దాటిన పరిస్థితులు కూడా కనిపించాయి.ఫేజ్ 1లో పరిస్థితితో పోల్చితే జీవో 111 రద్దు చేసిన తర్వాత చేపట్టిన ఫేజ్ 2లో కొనుగోళ్లు దారులు ఆసక్తి చూపించలేదు. కోకాపేట వంటి ప్రాంతాల్లో భారీగా ధరలు పడిపోయే ఛాన్స్ ఉందన్న చర్చ ప్రధానంగా తెరపైకి వచ్చింది. అయితే వీటన్నింటిని తలకిందులు చేస్తూ? తాజాగా హెచ్ఎండీఏ చేపట్టిన వేలం ఏకంగా ఎకరం భూమి వంద కోట్లు దాటింది. ఇక్కడ ప్రభుత్వం నిర్ణయించిన ఎకరం ధరనే రూ. 35గా ఉంది. మొత్తంగా 45 ఎకరాల్లో ఉన్న ఏడు ప్లాట్‌లతోనే రూ.3,319 వేల కోట్లను ఆర్జించింది. ఫలితంగా కోకాపేట భూమి ధరలు కేక పుట్టించినట్లు అయింది. దీంతో హైదరాబాద్ భూముల ముచ్చట టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. మొత్తంగా జీవో 111 రద్దుతో లక్ష ఎకరాల భూమి అందుబాటులోకి వచ్చినప్పటికీ?. భూములకు ఈ స్థాయి ధరలు రావటంపై రియల్ రంగం నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరోవైపు బుద్వేల్ లో కూడా భూముల వేలానికి నోటిఫికేషన్ జారీ చేసింది హెచ్ఎండీఏ. ఇక్కడి భూములకు కూడా భారీగా ధరలు పలికే అవకాశం కనిపిస్తోంది.

# ఆదిలాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

ఆదిలాబాద్:ఆదిలాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మావల-గుడిహత్నూర్ మండలాల మధ్య 44వ జాతీయ రహదారిపై కంటైనర్ లారీ బోల్తా పడింది. రాజస్థాన్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ వాఘపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి డివైడర్ను ఢీకొట్టి బోల్తాపడింది.ఈ ఘటనలో లారీలోని డ్రైవర్తో సహా ద్విచక్రవాహనదారుడికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద దృశ్యం సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. రోడ్డుపై కంటైనర్ బోల్తా పడడంతో రవాణాకు కాసేపు అంతరాయం ఏర్పడింది. దీంతో క్రేన్ సాయంతో లారీని పక్కకు తొలగించారు..

## అప్పులపై కడిగిపారేసిన కాగ్....

హైదరాబాద్, ఆగస్టు 8 : రిజర్వు బ్యాంకు సహా పలు ద్రవ్య సంస్థల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అప్పులతో ఆర్థిక వ్యవస్థ మెరుగు పడడానికి బదులుగా మరింత లోటులోకి వెళ్తున్నదంటూ కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) ఆందోళన వ్యక్తం చేసింది. రుణాలు తీసుకున్నప్పుడు దాన్ని రాష్ట్రంలో సంపదను సృష్టించే కాపిటల్ ఎక్స్ పెండిచర్ రూపంలో ఖర్చు చేయాల్సి ఉంటుందని, కానీ దానికి కొంతమాత్రమే ఖర్చు పెట్టి, మిగిలినదాన్ని పాత అప్పులను తీర్చడానికి, వాటికయ్యే వడ్డీలు కట్టడానికే సరిపోతున్నదని వ్యాఖ్యానించింది. అసెంబ్లీలో ఆదివారం ప్రవేశపెట్టిన గడచిన ఆర్థిక సంవత్సరం (2021-22) ఆడిట్ రిపోర్టులో పై అంశాలను వెల్లడించింది. అన్ని రూపాల్లో రాష్ట్రానికి సమకూరే రెవెన్యూలో దాదాపు 46శాతం నివారించలేని అవసరాల కోసమే కేటాయించాల్సి వస్తున్నదని వివరించింది.రాష్ట్ర స్వీయ ఆర్థిక వనరుల్లో దాదాపు సగంమేర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లు, అప్పుల మీద వడ్డీ చెల్లింపుల్లాంటి 'తప్పనిసరి' ఖర్చు కోసమే వెచ్చించాల్సి వస్తున్నదని పేర్కొన్నది. గత ఆర్థిక సంవత్సరంలో రూ. 1.27 లక్షల కోట్ల రాష్ట్ర ఆదాయంలో రూ. 30 వేల కోట్లను జీతాల కోసం, రూ. 19 వేల కోట్లను వడ్డీల కోసం, రూ. 14 వేల కోట్లను పింఛన్ల కోసం ఖర్చు చేసినట్లు వివరించింది. రాష్ట్రం 2018-19లో రెవెన్యూ మిగులులో ఉన్నదని, కానీ 2021-22 నాటికే రూ. 9,335 కోట్ల లోటులోకి వెళ్లిపోయిందని పేర్కొన్నది. జీతాల కోసమే ఆదాయంలో సుమారు 19శాతం మేర, 8.47శాతం పింఛన్ల కోసం, 12శాతం వడ్డీ చెల్లింపుల కోసం ఖర్చు చేయాల్సి వస్తున్నదని తెలిపింది.గతేడాది మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ. 1.76 లక్షల కోట్ల మేర రెవెన్యూ ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్నా అందులో కేవలం 72శాతం మాత్రమే (రూ. 1.27 లక్షల కోట్లు) సమకూర్చుకోగలిగిందని పేర్కొన్నది. నాన్-టాక్స్ రెవెన్యూ, కేంద్ర ప్రభుత్వం నుంచి అందే గ్రాంట్ల విషయంలో అంచనాలు తలకిందులయ్యాయని వ్యాఖ్యానించింది. ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయాలనుకున్న అంచనాల్లోనూ తేడా వచ్చి మొత్తం రూ. 1.69 లక్షల కోట్లలో రూ. 1.36 లక్షల కోట్లను మాత్రమే (81%) ఖర్చు చేయగలిగిందని ఉదహరించింది.

# కుక్కల బెడద తీరేదెన్నడో..?



చేవెళ్ల, ఆగష్టు 08 (ప్రజాపాలన):పామెన గ్రామంలో వీధి కుక్కల బెడద అధికమైంది. కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తూ మేకలు, కోళ్లపై దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో రోడ్లమీద ప్రయాణించాలంటేనే ప్రజలు భయాబ్రాంతులకు గురవుతున్నారు. కుక్కల భయానికి ఇంటి నుండి చిన్నారులను బయటకు పంపలేక, కర్ర సహాయంతో తప్ప బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయా కాలనీల ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు ఇప్పటికైనా సమన్వయంతో కుక్కల బెడదపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## డాక్టర్ శివాజీరావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే యాదయ్య



చేవెళ్ల ఆగస్టు 08(ప్రజా పాలన):చేవెళ్ల మండల కేంద్రంలో శ్రీనివాస హాస్పిటల్ ద్వారా ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ శివాజీ రావు నిన్న సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య మంగళవారం శివాజీ రావు పార్థికదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. శివాజీ రావు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు నివాళులర్పించారు.

## జవహర్ నగర్లో మహిళ వివస్త్రతను ఖండిస్తూ ఆమెకు ధైర్యం చెప్పిన చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్



జవహర్ నగర్ (ప్రజాపాలన ప్రతినిధి): జవహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్త్రీని వివస్త్రను చేసిన సంఘటన తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ ఆ అమ్మాయి ఇంటికి చేరుకొని. పరామర్శించి ఎల్లవేళల మీకు ఆరాధ్య ఫౌండేషన్ విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన సమితి అండగా ఉంటుందని ధైర్యం చెప్పడం జరిగింది. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకున్నది ప్రజలు మహిళలు స్వతంత్రంగా జీవించడానికి అని, అలనాడు రాజ శేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే ,ఎన్కౌంటర్ చేయడం జరిగింది. ఇప్పుడు ఈ కిచకున్ని ఎందుకు తగిన శిక్ష వేయడం లేదని ప్రశ్నించారు. అంతేకాకుండా ఆ అమ్మాయికి న్యాయం జరిగేంత వరకు కోర్టు ఖర్చులు మొత్తం తానే భరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ నాయకులు,విశ్వకర్మ హక్కుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ మారోజు సోమాచారి, రాష్ట్ర నాయకులు సదానంద చారి, కాప్రా ఇన్చార్జ్ అనంతోజు కృష్ణమాచారి ,జవహర్ నగర్ అధ్యక్షులు రాళ్ల బండి భైరవ చారి తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం


బుధవారం 09, ఆగస్టు 2023

## ఇంతకీ గద్దర్ పెహచాన్ ఏంటి?

అవును ఇంతకీ గద్దర్ పెహచాన్ ఏమిటి? గుమ్మడి విఠల్‌రావు ఎట్లా గద్దర్ అయ్యిండు. గద్దర్ అస్తిత్వం ఏంది? ప్రస్తుతం నడుస్తున్నది అస్తిత్వాల కాలం కాబట్టి ఇది తెలుసుకోవాల్సిన అంశం. 1970వ దశకం ఆరంభంలో సుప్రసిద్ధ సినీ దర్శకులు బి.నరసింగరావు నేతృత్వంలో ఆల్వాల్‌లోని 'ఆర్ట్ లవర్స్ అసోసియేషన్'నుంచి ప్రారంభమైన గద్దర్ తన కల, గళ ప్రయాణంలో 'జన నాట్య మండలి' ద్వారా ఎర్రజెండాను ఎత్తుకున్నాడు. 1973లో తన తొలి పాటల పుస్తకం 'వీబీ గద్దర్ పాటలు' పుస్తకం వెలువడింది. ఎమర్జెన్సీ తర్వాత విప్లవోద్యమంతో మమేకమైండు. చేస్తున్న బ్యాంకు ఉద్యోగాన్ని వదిలి గొంగడి భుజానేసుకొని దేశమంతటా అజ్ఞాతంగా తిరుగుతూ తన మాట, పాట, ఆట ద్వారా జనహృదయాల్లో స్థానం సంపాదించుకున్నడు. మావోయిస్టు సిద్ధాంతాన్ని నమ్మి, ఆచరించి ఉద్యమానికి ఊపిరులూదిండు. ఇంకా చెప్పాలంటే 'జాలిమ్ కౌన్‌రే, ఉస్ కా జులుమ్ క్యా హైరే' అంటూ దేశమంతటా విప్లవ భావజాలాన్ని వ్యాప్తిజేసిండు. ఆ ఉద్యమంలో ఉంటూనే దళితులపై మారణకాండకు కారణమైన కారంచేడు, చుండూరు సంఘటనలకు వ్యతిరేకంగా 'దళిత పులులమ్మా' అంటూ పాటలు పాడిండు. అయితే పక్కా బహుజన కాన్సెప్ట్‌తో పనిచేస్తున్న కాన్షీరామ్ నాడే 'దళితులు' నిజంగానే పులులైతే ఇట్లా వేటాడబడేవారు కారన్నాడు. ఇది నిజంగా మావోయిస్టులతో కలిసి నడుస్తున్న 'దళితుల'కు హెచ్చరిక లాంటిది. ఈ హెచ్చరిక బాగానే పనిచేసిందని చెప్పవచ్చు. లేకుంటే శివసాగర్ లాంటివాళ్లు పార్టీని ప్రశ్నించేవారు కాదు. బయటికొచ్చేవారు కాదు. ఈ హెచ్చరిక గద్దర్‌పై కొంచెం ఆలస్యంగా ప్రభావం చూపించింది. మరోవైపు పీపుల్స్‌వార్/ మావోయిస్టు పార్టీ జనసభ పేరిట తెలంగాణ డిమాండ్‌ను ముందుకు తీసుకువచ్చినపుడు అందులో ముందువరుసలో ఉండి తన పాట, ఆటను అంతర్లీనం చేసిండు. భువనగిరి, సూర్యాపేట, వరంగల్, హైదరాబాద్ ఇట్లా జనసభ ఎక్కడ తెలంగాణ సభలు ఏర్పాటుచేసినా ఇక్కడి ప్రజల గాయాలను గేయాలు చేసిండు. పాడి వినిపించి కార్యోన్ముఖులను చేసిండు. మావోయిస్టులతో మమేకమైనందుకు చంద్రబాబునాయుడు పాలనలో ముసుగు పోలీసులు 'గ్రీన్ టైగర్స్' ఆయన బాడీలో 1997 ఏప్రిల్ 6న తుపాకీ తూటాలు దింపిండ్రు. 25 ఏండ్లకు పైగా తూటాను బాడీలో మోసిండు. అట్లా తూటాను మోస్తూనే తెలంగాణ కోసం ఆయన ఎక్కని వేదిక లేదు. మొక్కని గడప లేదు. 'పోరు తెలంగాణ'మైండు. 'అమ్మా.. తెలంగాణమా' అని గానమైండు 'పొడుస్తున్న పొద్దు'యిండు. తెలంగాణ ప్రజాఫ్రంట్ చైర్మన్‌గా ఊరూరా తిరిగిండు. మూలకున్న చీపురు మొదలు ఢిల్లీలో రాజ్యాధికారం వరకు కొన్ని వేల పాటలు ఆయన కలం నుంచి జాలువారినయి. 'ప్రజాకవి'గా తెలంగాణ ఉద్యమంతో పాటు దళితోద్యమాలతోనూ మమేకమైండు. ఎస్సీ వర్గీకరణను సమర్థించినా మాలలకు వ్యతిరేకంగా లేడు. భాగ్యరెడ్డి వర్మకు సముచితమైన స్థానం దక్కలేదు. అందుకు కొట్లాడాలె అనేటోడు. సస్తే మాలల శ్మశానం కూడా వేరే ఉంటుదనేటోడు. ఇదే దశలో గద్దర్ కూడా ఎక్స్‌ట్రీమ్ లెఫ్ట్ నుంచి క్రమంగా దళిత ఉద్యమాలవైపు వచ్చిండు. అట్లా సొంత గొంతుకను వినిపించినందుకు ఆయన పీపుల్స్‌వార్/ మావోయిస్టు పార్టీకి దూరమైండు. నిజానికిది ఆయనకు స్వేచ్ఛనిచ్చింది. పంజరం నుంచి విడిచిన పక్షిలాగా తాను అనుకున్నది ఆచరించిండు. కొత్తగా బుద్ధిజం, పూలే, అంబేద్కర్‌ను చదువుకున్నడు. కడసారి వరకు కర్రకు బుద్ధిజానికి సూచనగా రంగుల జెండా కట్టుకొని తిరిగిండు. ఇక నా బాట 'అంబేద్కర్ మార్గమే' అని కరాకండిగా తేల్చిచెప్పిండు. ఎన్నికల్లో పోటీ చేయాలని, పార్టీ పెట్టాలని కూడా ఆలోచించిండు. అంతేకాదు, ఆధ్యాత్మికం వైపు మళ్లీ రామానుజ విగ్రహం దగ్గర ఆయన అంటరానితనం గురించి, యాదగిరిగుట్టలో నరసింహస్వామి సమక్షంలో తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు తీర్చిదిద్దిన గుడి గురించి పాడిండు. ఇంద్రకీలాద్రి మొదలు భద్రకాళి వరకు అనేక గుళ్లకు తిరిగిండు. ఇట్లా గద్దర్‌కు బహుముఖ అస్తిత్వాలున్నాయి. కానీ అన్ని అస్తిత్వాలు కనుమరుగై ఒక్క మావోయిస్టు అస్తిత్వమే మిగలాలని కొందరు కోరుకుంటున్నారు. మరికొందరు ఒక్క తెలంగాణ అస్తిత్వమే మిగిలి మిగిలినవన్నీ రద్దుకావాలని కోరుకుంటున్నారు. ఈ కోరికలకు అనుగుణంగా మావోయిస్టు సానుభూతిపరులు లేదా తెలంగాణ ప్రభుత్వ శుద్ధ వ్యతిరేకులు గద్దర్‌కు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయడాన్ని తప్పుపడుతున్నారు. గద్దర్ చనిపోయిన తర్వాత ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు జరపాలని డిమాండ్ చేసినవారిలో నేనూ ఉన్నాను. దానికి కొందరు కాంగ్రెస్ వాదులు ఆ క్రెడిట్ బీఆర్ఎస్‌కు దక్కకుండా తుపాకీ తూటాలు దించిన పోలీసులే ఆయనకు గన్ సెల్యూట్ ఇవ్వడం కుదరదన్నారు. మరోవైపు మావోయిస్టు సానుభూతిపరులు ప్రజల మనిషిని ప్రభుత్వం పరంచేస్తే ఎట్లా అని దీర్ఘాలు తీస్తున్నారు. అవును గద్దర్ ప్రజల మనిషి కాబట్టే ఆయనకు ప్రభుత్వమే అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు చేయాలని కోరుకున్న. ఆయన నిఖార్సయిన తెలంగాణ వాది. అంతిమంగా అంబేద్కరిజమే తన గమనం, గమ్యం అని తేల్చిచెప్పిండు. నడిచొచ్చిన తొవ్వ ముండ్లదారి అని తెలుసుకున్నడు. గద్దర్‌కు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు చేయవద్దనే పెద్దలు ఆయనను అయితే గియితే మా మావోయిస్టు శిబిరంలో కట్టెయాలె తప్ప. పలుపు లేకుండా ఎట్లా వదిలిపెడుతామన్నట్టుగా మాట్లాడుతున్నారు. వీళ్లే లేదా వీళ్లలో కొందరు ఈ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో ప్రభుత్వం చేయకపోయి ఉంటే, దళితుడు కాబట్టే ఆయన్ని అగౌరవపరిచింది. రాజ్యసభలో తెలంగాణను వ్యతిరేకించిన హరికృష్ణకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపి నిఖార్సయిన తెలంగాణవాదికి నిరాకరించారని చెప్పేవారు. ఇది రెండు నాలుకల ధోరణి. నిజానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనది. ఇప్పటికీ ఎక్కడెక్కడో కుట్రకేసులు నమోదై ఉన్న సందర్భంలో ఈ అధికారిక అంత్యక్రియలు జరిగాయని గుర్తించాలి. ఇంకా చెప్పాలంటే ఎటువంటి గుర్తింపునకు, శాశ్వత గౌరవానికి నోచుకోకుండా చనిపోయిన శివసాగర్, వంగపండు ప్రసాదరావు సరసన గద్దర్‌ను చేర్చి నివాళి అర్పించి ఆయన్ని మరిచిపోదామనుకున్న వారికి ఈ అధికారిక అంత్యక్రియలు పెద్దగా మింగుడు పడుతలేదు. శవాల మీద పేలాలేరుకునే రాజకీయాలను సోషల్ మీడియాలో వండి వారుస్తున్నారు. చావు కాలంలో వివిధ రాజకీయ నాయకులు నవ్వుతూ గద్దర్‌కు నివాళు లర్పిస్తున్న ఫొటోలే ఇందుకు నిదర్శనం. నిజానికి గద్దర్ అభిమానులుగా విర్రవీగే వారందరూ ఇప్పటివరకు ఆయన రాసిన పాటలన్నింటిని సమగ్ర సంకలనంగా ఒక్క దగ్గరికి ఎందుకు తీసుకురాలేకపోయిండ్రో చెప్పాలి. ఇప్పటికైనా ఈ బీరాలు పలికే శూరులు ఆయన సమగ్ర కవిత్వం/ పాటలు అచ్చువేయాలి. ఆయన గురించి ఎన్నడూ మంచి చెడ్డలు పట్టించుకోనివారు, ఆపదలో ఆయనకు అణాపైసా సహాయం చెయ్యని మారాజులు దేశ, విదేశాల్లో ఉండి సుద్దులు చెప్తున్నారు. వాళ్లందరికీ జోహార్లు. ఇట్లా ఏది పడితే అది? నోటికి ఎంతొస్తే అంత నిందలు మాట్లాడే వారందరూ అబ్బురపడే విధంగా గద్దర్ సమగ్ర పాటలను తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురించాలి. అట్లాగే ఏటా ఆయన జయంతి రోజున ఒక 'తెలంగాణ ప్రజాకవి'కి గద్దర్ పురస్కారాన్ని ప్రభుత్వమే ప్రకటించి, ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలి. తెలంగాణ సంస్కృతిని నిలబెట్టే ఒక కట్టడానికి ఆయన పేరుంచాలి. లౌక్యం, లౌల్యం లేకుండా తెలంగాణ త్యాగనిరతిని ఈ తరానికి అందించిన ప్రజా యుద్ధనౌకకు అదే సరైన నివాళి.

# అలుపెరుగని పోరాట యోధుడు గద్దర్

ప్రజా వాగ్గేయ కారుడు, ప్రజా కవి, కళాకారుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఇకలేరు. సమస్యలపై గొంతెత్తిన 'ప్రజా యుద్ధనౌక' దివికేగింది. తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపు తెచ్చిన ఆ గొంతు శాశ్వతంగా మూగబోయింది. గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్ రావు. ఉమ్మడి మెదక్ జిల్లా తూప్రాన్‌కు చెందిన లచ్చుమ్మ, శేషయ్య దంపతులకు 1949లో ఆయన జన్మించారు. కొన్ని రోజుల కిందట ఆయన గుండె సంబంధిత రుగ్మతతో బాధపడుతూ అమీర్‌పేటలోని ఆపోలో స్పెక్ట్రా ఆస్పత్రిలో చేరారు. వైద్యులు ఆయన గుండెకు బైపాస్ సర్జరీ నిర్వహించారు. కోలుకుంటున్నానని ప్రకటన కూడా విడుదల చేశారు గద్దర్. కానీ, ఇంతలోనే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. అశేష అభిమానులను శోకసంద్రంలో ముంచారు. దాదాపు యాభై వసంతాలు పైగా ప్రజలతో మమేకమై ఎన్నో ప్రజా ఉద్యమాలకు తన మాట పాట ద్వారా ఊపిరి నింపిన విప్లవకారుడు. నక్సల్బరీ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత బహుజన ఉద్యమం, సాంస్కృతిక ఉద్యమం ఇలా అన్ని ఉద్యమాలలో తన పాటలతో ప్రజా జీవితాలను ప్రభావితం చేశారు. ప్రభుత్వాలను కదిలించారు. బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో పోతావ్ కొడకో నైజాము సర్కరోడా అని రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ విమోచన కొరకు గళమెత్తారు. 1980 లో చాల ఇళ్లల్లో భద్రం కొడుకో నా కొడుకో కొమరన్న పాట, మదన సుందరి, భారత దేశం భాగ్య సీమ రా సకల సంపదలు గల్ల దేశమున దరిదరమెట్లుందో నాయన, నీతి గల్ల మన దేశంలో న అవినీతేందుకు పెరిగిపోయార పాట . చుండూరు దళితుల ఊచకోత వ్యతిరేకంగా, జ్ఞానం ఒక్కడి సొత్తు కాదన్న అది సర్వజాతుల సంపదోరన్న అనే పాట తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ పాడిన 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా..' పాట ఉద్యమాన్ని ఉరకలెత్తించింది. నిజామాబాద్, హైదరాబాద్‌లో గద్దర్ విద్యాభ్యాసం చేశారు. 1975లో కొద్ది కాలం కెనరా బ్యాంకులో ఉద్యోగం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ పాడిన 'పొడుస్తున్న



పొద్దు మీద నడుస్తున్న గానమా.. పోరు తెలంగాణమా' పాట ఎంతటి ప్రభావం చూపిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉద్యమం అప్పటిదాకా ఒక ఎత్తు. ఆ పాట తర్వాత మరొక ఎత్తుగా కొనసాగింది. గద్దర్ ఆటా పాట కోట్లాది మందిని కదిలించింది. ఉద్యమాన్ని ఉరకలెత్తించింది. 'అమ్మా తెలంగాణమా..', 'బండెనక బండి కట్టి..', 'భద్రం కొడుకో..', 'మదనాసుందరి', 'అడవి తల్లికి వందనం' ఇలాంటి వందలాది పాటలతో ప్రభావం చూపారు గద్దర్. జనం గోసలను తన పాటల ద్వారా వినిపించారు. 'నీ పాదం మీద పుట్టుమచ్చనై పాటకు'కు నంది అవార్డుకు ఎంపికయ్యారు గద్దర్. కానీ, నంది అవార్డును స్వీకరించేందుకు తిరస్కరించారు. పీపుల్స్ వార్, మావోయిస్టు ఉద్యమం, తెలంగాణ ఉద్యమాల్లో తన గొంతు వినిపించారు గద్దర్. తన గళంతో కోట్లాది మంది ప్రజలను ఉత్తేజపరిచారు. 1987లో కారంచేడు దళితుల హత్యలపై గద్దర్ అవిశ్రాంతంగా పోరాటం చేశారు. నకిలీ ఎన్‌కౌంటర్లను తీవ్రంగా వ్యతిరేకించారు. అమరవీరుల కుటుంబాలకు చేయూత నిచ్చేవారు. పీపుల్స్ వార్ పార్టీ క్యాడర్ రిక్రూట్మెంట్ తన పాటల ద్వారా ప్రభావితం అయ్యింది. చాల మంది సానుభూతిపరులు, పౌర ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు, దళిత బహుజన సంఘాలలో సాంస్కృతిక విప్లవం తెచ్చిన వ్యక్తి. అయన పాటలతో ఉత్తేజమై ఎందరో నక్సల్ ఉద్యమంలో చేరారు. ఈ క్రమంలోనే 1997 ఏప్రిల్ 6న గద్దర్‌పై హత్యాయత్నం జరిగింది. నాడు మరణం అంచుల దాకా వెళ్లి, ప్రాణాలతో బయటపడ్డారు. నాటి నుంచి ఆయన శరీరంలో ఒక బుల్లెట్ అలాగే ఉండిపోయింది. ఆ బుల్లెట్‌ను తొలగించేందుకు శస్త్రచికిత్స చేస్తే, ఆయన ప్రాణాలకే ప్రమాదమని అలాగే వదిలేశారు వైద్యులు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ గద్దర్ చురుగ్గా పాల్గొన్నారు. భావజాల వ్యాప్తి కోసం ఊరురా తిరిగి బుర్రకథలతో ప్రచారం చేసేవారు. అలా ఆయన ప్రదర్శనను చూసిన సినిమా దర్శకులు బి. నరసింగరావు.. భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రతి ఆదివారం ఆయన ప్రదర్శనలు ఇచ్చేవారు. 1971లో బి. నరసింగరావు ప్రోత్సాహంతో గద్దర్ 'ఆపర రిక్షా' పేరుతో తన మొదటి పాట రాశారు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది. రాజ్యాంగ సంక్షోభానికి వ్యతిరేకంగా, సామాజిక తెలంగాణ స్వప్నం నెరవేరలేదని, ఎంతో కాలంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ కేవలం కొందరి చేతుల్లో ఉందని వాపోయేవాడు. గత కొంత కాలంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ పట్ల వల్లమాలిన అభిమానం. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో పాల్గొన్నారు, పౌర ప్రజా సంఘాలతో మమేకమై భారత్ బచావో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించినా, ఢిల్లీ లో దేశానికి పతకాలు సాధించిన రేజిలర్లు పై లైంగిక వేధింపులు జరిగినా, బిల్కిస్ బాను రేప్ కేసులో నిందితులను క్షమాభిక్ష ప్రసాదించినా మాకు సంబందించిన విషయాలు కావని మౌనం పాటిస్తున్న తెలుగుదేశం, జనసేన, వైఎసార్పీ చివరికి గద్దర్ ను భౌతికంగా నిర్మూలించేందుకు దాడులు జరిపిన పార్టీలు సైతం గద్దర్ ని కొనియాడుతున్నారు. అలాగే ఒక విప్లవకారుడి చివరి అంతిమ యాత్రలో ప్రభుత్వ లాంఛనాలతో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అరుదైన వ్యక్తి గద్దర్. ప్రాంతాల మధ్య అంతరాలను వెనుకుబాటు తనాన్ని గట్టిగా వ్యతిరేకించారు. ఆరు నెలల కింద రాయలసీమ ప్రజా సంఘాల వేదిక లో ప్రసంగించారు. నీళ్లు నిధులు సామాజిక సమగ్రత, లోకిక ప్రజాతంత్ర ఉద్యమాలకు బాసటగా నిలిచారు. రాయలసీమ పట్ల ప్రత్యేక అభిమానం. ముప్పై సంవత్సరాల క్రిందట మహాబోధి విద్యాలయం ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థులకు విద్యాప్రదానం చేశారు. పాఠశాలలో తల్లితండ్రులు కోల్పోయిన వారికి, సింగిల్ పేరెంట్ పిల్లలకు ఉచిత విద్య అందించారు. గుమ్మడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టారు. తెలుగు నేలపైన ప్రజాకళలున్నంత వరకు గద్దర్ పాట సజీవంగా ఉంటుంది.

**డా. యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక.**

# నష్టాల్లో కొబ్బరి రైతులు...

ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నాఫెడ్, ఆయిల్ ఫెడ్ ద్వారా కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేయాలి. కొబ్బరి అధికంగా పండించే ప్రాంతాలలో పరిశోధనా కేంద్రాలు, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు



ఏర్పాటు చేయాలి. సమస్యలు పరిష్కారానికి కొబ్బరి రైతులందరూ సంఘటితం కావడమే ఇందుకు పరిష్కారం. "కొబ్బరి చెట్టు కొడుకు కన్నా మిన్న" అని పెద్దలు అంటారు. కొడుకులు చూసినా చూడకపోయినా ఇంటి దగ్గర పది కొబ్బరి చెట్లు ఉంటే బతికేయవచ్చని నమ్మకం. అట్లాంటి కొబ్బరి పంటను నమ్ముకున్న రైతులు నేడు నష్టాల్లో ఉన్నారు. ప్రపంచ కొబ్బరి ఉత్పత్తిలో భారతదేశం మూడవ స్థానంలో ఉంది. మన దేశంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక తర్వాత ఆంధ్రప్రదేశ్ నాల్గవ స్థానంలో ఉంది. రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల 50 వేల ఎకరాల వరకు కొబ్బరి విస్తీర్ణం ఉంది. ప్రధానంగా సముద్ర తీరంలో ఉన్న కోనసీమ, ఉద్దానం ప్రాంతాలలో అధిక విస్తీర్ణంలో ఉన్నా మెట్ట భూములలో కూడా కొబ్బరి విస్తీర్ణం అధికంగానే ఉంది. కోకోనట్ బోర్డు లెక్కల ప్రకారం రాష్ట్రం విస్తీర్ణంలో నాలుగో స్థానంలో ఉన్నా ఉత్పాదకతలో మొదటి స్థానంలో ఉంది. గత అనేక సంవత్సరాలుగా ఎర్ర నల్లి, తెల్ల దోమ వంటి తెగుళ్లు ఆశించడంతో కొబ్బరి దిగుబడి బాగా తగ్గింది. మరోవైపు మార్కెట్‌లో ధరలు హెచ్చుతగ్గులుగా ఉండడం వలన కూడా కొబ్బరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కరోనా కాలం నుండి కొబ్బరి రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. కొబ్బరి రైతులకు ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ పథకాలు అమలు కావడం లేదు. ఎకరా కొబ్బరి సాగుకు సంవత్సరానికి రూ.40 వేలకు పైగా పెట్టుబడి ఖర్చులు అవుతున్నాయి. ఎరువులు, పురుగుమందుల ధరలు పెరిగిపోవడంతో పంట ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోయాయి. చెట్టు నుండి కొబ్బరికాయలు కోసి గుట్టలుగా వేయడానికి ఒక్కో కాయకు 3 రూపాయలు ఖర్చవుతున్నది. అయితే వ్యాపారులు ఎండు కొబ్బరికాయకు 6 రూపాయలకు మించి ధర ఇవ్వడం లేదు. 100 కొబ్బరికాయలు కొనుగోలు చేస్తే రైతు నుండి అదనంగా 10 కొబ్బరికాయలు వ్యాపారులు తీసుకుంటున్నారు. కొబ్బరి రైతుకు కోత ఖర్చులు కూడా రాని పరిస్థితి ఉంది. వ్యాపారులు కొబ్బరి తోటలలో పంట కొనుగోలు సందర్భంగా ఒక్కో కొబ్బరి చెట్టుకు గతంలో వెయ్యి రూపాయలు వరకు ధర ఇచ్చేవారు. ఈ సంవత్సరం ఒక్కో కొబ్బరి చెట్టుకు రూ.550 నుండి రూ.700 వరకు ధర ఇస్తున్నారు. ఎకరా కొబ్బరి తోటలో సుమారు 60 చెట్లు ఉండడం వలన గతంలో ఎకరాకు రూ.60 వేలు ఆదాయం వచ్చేది. కొన్ని ప్రాంతాల్లో కొబ్బరి అంతర పంటగా కోకో ఇతర పంటలు సాగు చేయడంతో మరో రూ.30 వేల నుండి 40 వేలు ఆదాయం వచ్చేది. నేడు ఆ పరిస్థితి లేదు. కష్టపడి రైతు నాణ్యమైన పంట పండించినా కొనుగోలు చేసే స్థితి లేదు. నష్టాలకు కొబ్బరికాయలు అమ్ముకోలేక తోటలో నిల్వబెడితే వర్షాలకు తడిచి మొలకలు వచ్చేస్తున్నాయి. కొబ్బరి రైతుల గోడును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. మార్కెట్‌లో వినియోగదారులు మాత్రం ఒక్కో కొబ్బరికాయను 20 నుండి 25 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ మాయాజాలంతో కొబ్బరి రైతులు నలిగిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు కొబ్బరికాయలు ఎగుమతి అవుతున్నాయి. వేసవి కాలంలో కొబ్బరి బోండాలకు డిమాండ్ ఉంటుంది. పండుగల సమయంలో కొబ్బరికాయలు వినియోగం అధికంగా ఉంటుంది. ప్రస్తుతం ఎండు కొబ్బరికి కూడా మార్కెట్‌లో డిమాండ్ ఉంది. మార్కెట్‌లో ధర ఎగుడు దిగుడులు సందర్భంగా అవసరమైతే నిల్వ చేసుకుని ధర పెరిగిన తర్వాత అమ్ముకునే అవకాశం రైతుకు లేదు. అందుకు తగిన గిడ్డంగులు గానీ, కోల్డ్ స్టోరేజ్‌లు గానీ అందుబాటులో లేవు. కొబ్బరి పంట ప్రాంతాలలో కొన్ని చోట్ల కొబ్బరి పీచు పరిశ్రమలు ఏర్పాటు చేశారు. కొబ్బరి ద్వారా తయారయ్యే మిగిలిన వివిధ ఉత్పత్తులకు సంబంధించిన తగిన పరిశ్రమలు లేవు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడం వలన రైతులకు ఆదాయం, యువతకు ఉపాధి దొరికే అవకాశం ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వాలు ఆలోచనలు చేయడం లేదు. కొబ్బరి వలుపు, దింపుడు కార్మికులు వేల సంఖ్యలో ఉపాధి పొందుతున్నారు. కొబ్బరి రైతు నష్టాలు ప్రభావం వీరు కనీస వేతనాలపై ఉంటుంది. కొబ్బరి రైతు పెట్టిన పెట్టుబడికి కనీసం మార్కెట్‌లో ఒక్కో కాయకు రూ.15 ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అయితే మార్కెట్‌లో వ్యాపారులు ఆ ధర ఇవ్వడం లేదు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. మన రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.3 వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధి కేటాయిస్తామని రాష్ట్ర బడ్జెట్ ప్రసంగాల్లో చాలా గొప్పగా చెబుతున్నారు. విత్తనం నుండి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలు పని చేస్తున్నాయని ప్రచారం ఊదరగొడుతున్నారు. ఆచరణకు వచ్చేసరికి అమలు కావడంలేదు. నాఫెడ్, ఆయిల్ ఫెడ్ రంగంలోకి దిగి రైతుల నుండి కొబ్బరికాయలు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నా పట్టించుకునే పరిస్థితి కనబడడం లేదు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల సందర్భంగా రాష్ట్ర ఎంపీలు కొబ్బరి రైతుల గోడు వినిపించి కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఒత్తిడి చేసే ప్రయత్నాలు ఎక్కడా కానరావడం లేదు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నాఫెడ్, ఆయిల్ ఫెడ్ ద్వారా కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేయాలి. కొబ్బరి అధికంగా పండించే ప్రాంతాలలో పరిశోధనా కేంద్రాలు, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. సమస్యలు పరిష్కారానికి కొబ్బరి రైతులందరూ సంఘటితం కావడమే ఇందుకు పరిష్కారం.

# జ్ఞానవాపి మసీదులో విగ్రహం త్రిశూలం ?

లక్నో, ఆగస్టు 8:జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో ఏఎస్ఐ సర్వే కొనసాగుతోంది. ఉదయం 8 గంటల నుంచి మొదలు పెట్టి సాయంత్రం 5 గంటల వరకూ షిఫ్ట్‌ల వారీగా సర్వే నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకూ అక్కడ హిందూ ఆలయానికి సంబంధించిన కొన్ని సంకేతాలను గుర్తించారు అధికారులు. రెండ్రోజుల పాటు జరిగిన సర్వేలో వీటిని సేకరించిన అధికారులు వాటిని భద్రపరిచారు. బేస్‌మెంట్‌లో చేపట్టిన సర్వేలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. హిందువులు చెబుతున్న ప్రకారం...మసీదు బేస్‌మెంట్‌లో నాలుగు అడుగుల శివుడి విగ్రహం దొరికింది. ఈ విగ్రహంతో పాటు 2 అడుగుల త్రిశూలం కూడా ఉంది. అంతే కాదు. అక్కడి గోడలపై కమలం పువ్వు గుర్తులు కనిపించినట్టు హిందువులు చెబుతున్నారు. ఓ జంతువు విగ్రహంతో పాటు, ఓ దేవత విగ్రహం కూడా గుర్తించినట్టు వివరించారు. మరి కొన్ని విగ్రహాల శకలాలు కనిపించినట్టు తెలిపారు. మూడో రోజు కూడా భారీ భద్రత నడుమ సర్వే జరుగుతోంది. మసీదులో పశ్చిమాన ఉన్న గోడపై హిందూ ఆలయానికి సంబంధించిన కొన్ని ఆనవాళ్లు కనిపించడం వల్ల ప్రత్యేక దృష్టి పెట్టారు. వీటి కోసం ప్రత్యేక యంత్రాలు తెప్పించి మరీ సర్వే చేస్తున్నారు. "మసీదులో పశ్చిమాన ఉన్న గోడపై పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాం. అక్కడ ఉన్న గడ్డిని పూర్తిగా తొలగించాం. మధ్యలో ఉన్న మినార్ నుంచి ఏవో శబ్దాలు వినిపించాయి. అవేంటని సర్వే చేస్తున్నాం. ఆ ప్రాంతాన్ని ఎవరో కావాలనే దాచి ఉంచినట్టు గుర్తించాం. అందుకే సర్వేకి ఇంకాస్త సమయం పట్టేలా ఉంది. కోర్టు మాకు నాలుగు వారాల సమయం ఇచ్చింది. పని వేగంగానే జరుగుతోంది. రేడార్ మెషీన్ వినియోగించి సర్వే చేస్తున్నాం. ఫలితాలు వచ్చేంత వరకూ దయచేసి అంతా ఓపిక పట్టండి"ఈ సర్వేపై పూర్తి నమ్మకంతో ఉన్నట్టు మరో అడ్వకేట్ సుధీర్ త్రిపాఠి వెల్లడించారు. ముస్లింలు కూడా ఎలాంటి అభ్యంతరాలు చెప్పడం లేదని, సర్వేకి సహకరిస్తున్నారని అన్నారు. స్థానికంగా ఈ యావ సర్వేపై ఉత్కంఠ అంతకంతకూ పెరుగుతోంది.

## కర్మాగారాలలో ఉద్యోగాలు స్థానికులకే ప్రాధాన్యత కల్పించాలి: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట ఆగస్టు 8 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న టువంటి కర్మాగారాలలో జగ్గయ్యపేట నియోజకవర్గ స్థానికులకే ఉద్యోగ అవకాశాలలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. రావిరాల గ్రామం నందు ది రాంకో సిమెం ట్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావుతో కలిసి ఉదయభాను పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చే స్తున్న యాజమాన్యం వారు వారి రాష్ట్రాలకు సంబం ధించిన నిరుద్యోగులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నా రని ఇది సమంజసంగా లేదని అన్నారుజగ్గ య్యపేట ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నందున స్థాని కులకే మొదటి ప్రాధాన్యత కల్పించాలని సూచించా రు.

# ధరలు నియంత్రించలేరా...?


దేశంలో రోజు రోజుకు నిత్యావసర ధరలతో పాటు టమాటాలు, మిర్చి ధరలు అమాంతంగా పెరిగి సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి.ప్రస్తుతం ప్రతి ఒక్కరి ఇంట్లో వాడుకునే కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రోజురోజుకు మార్కెట్లో కూరగాయల రేట్లు సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొన్నది. రోజువారీ కూలీ చేసే ప్రజలు మూడు పూటలు తిండి తినలేని పరిస్థితి ఎదురవుతుంది. ప్రజలకు అవసరమయ్యే ఏదో ఒక వస్తువు ధర రోజురోజుకు విపరీతంగా పెరగడంతో నిత్యం ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ధరలు పెరుగుతున్న నేపథ్యంలో నిరుపేదలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు ఎవరికీ పట్టడం లేదు. కనీసం నెలకు సరిపడా కూరగాయలతో పాటు నిత్యావసర వస్తువులు కొనాలంటే సుమారు రెండు వేల రూపాయల నుండి మూడు వేల రూపాయల వరకు తీసుకెళ్తే ఒక్క పైసా కూడా మళ్లీ మిగలడం లేదు. సామాన్య ప్రజలు కూలి పని ద్వారా సంపాదించిన రోజు వారి మొత్తం సంపాదన ఇంటి ఖర్చులకే సరిపోతోంది. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో దిక్కుతోచని స్థితిలో సామాన్య మధ్య తరగతి ప్రజలు ఉన్నారు. ఆదాయం మూరెడైతే ఖర్చు మాత్రం బారెడవుతుండటంతో బతుకు ఎలా సాగించాలన్న సందిగ్ధంలో పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు తల్లడిల్లుతున్నారు. ప్రతిరోజు ధరలు పెరుగుతుండడంతో



సామాన్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. నిత్యావసర, కూరగాయల ధరలు రోజు రోజుకు పెరగడంతో పట్టపగలే వినియోగదారుడికి చుక్కలు కనిపిస్తున్నాయి. చిల్లర దుకాణాల నుంచి సూపర్ మార్కెట్ల దాకా వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ధరలను ఇష్టారాజ్యంగా పెంచుతుండటంతో సామాన్య ప్రజలు ఇంటి నుండి మార్కెట్‌కు వెళ్లాలంటే జంకుతున్నారు. నిత్యావసర వస్తువుల బ్లాక్ చేసి ధరలను పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వాలు ప్రకటించిన ఆ దిశగా అధికారుల చర్యలు లేకపోవడంతో వినియోగదారులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా పెరిగిన ధరలతో సామాన్య ప్రజల బతుకులు అస్తవ్యస్తంగా మారాయి.దేశంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన సామాన్య ప్రజలు వాడే టమాట ధర విపరీతంగా పెరుగుతోంది. ప్రతిరోజు కిలోకు 150 రూపాయల నుండి 200 రూపాయల వరకు ధర పలుకుతోంది. ఇక మిర్చి అయితే కొనలేక వెనుదిరుగుతున్నారు. నిత్యావసర వస్తువులైన మంచి నూనె, పాలు, పప్పులు రాకెట్ వేగంతో దూసుకుపోయే పరిస్థితి ఉన్నది. దేశంలో సుమారు 27% మంది సామాన్య పేద ప్రజలు పప్పు వాడకం మానేశారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణకు సవరణ చర్యలు తీసుకోవాలి. కానీ కేంద్ర ప్రభుత్వం రాబోయే ఎన్నికల వ్యూహాల్లో పథకాలు రచిస్తున్నారు తప్ప దేశ ప్రజానీకం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో కనీసం ఆలోచన చేయకపోవడం శోచనీయం. మొక్కుబడి పర్యటనలు చేయడం ద్వారా అసలు సమస్యలకు పరిష్కారం లభించదు అని ఇకనైనా గ్రహించాలి.దేశవ్యాప్తంగా జూలై నెలలో రుతుపవనాలు ప్రారంభమైనప్పటికీ, సరైన వర్షపాతం నమోదు కాలేదు. తూతూమంత్రంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలుపుతోంది. ఈ పరిస్థితుల్లో రైతులకు లాభసాటిగా వ్యవసాయ రంగం మార్చేందుకు పాలకులు నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలి. నూతన వంగడాలు పంటల సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు శిక్షణ అవగాహన కల్పించాలి. రాబోయే కాలంలో ఆహార ఉత్పత్తులకు ఆటంకం లేకుండా చూడాలి. తద్వారా దేశ జనాభా అనుగుణంగా ఆహార ధాన్యాల భద్రత కల్పించవచ్చు. అధిక ధరలకు కళ్లెం వెయ్యవచ్చు. జీఎస్టీ నెలకు లక్ష యాభై కోట్ల రూపాయలు సమకూరినా సెన్సెక్స్, నిఫ్టీ వంటివి లాభాల బాట బాటలో పయనించినా నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం నియంత్రణ చేయకుండా ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశం వాస్తవ అభివృద్ధి సాధించలేదని గ్రహించాలి. కూరగాయల ధరలు కిరాణా సరుకులతో పోటీ పడుతున్నాయి. ఇక డీజిల్, పెట్రోల్, విద్యుత్, వంట గ్యాస్ నిత్యావసర ధరలతో సై సై అంటున్నాయి. నిత్యావసర ధరలతో పాటు కూరగాయల ధరలు రోజురోజుకు ఆకాశం అంటుతూ వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. వడగాడ్పుల దెబ్బ తగిలినా కోలుకోవచ్చు.. కానీ కూరగాయల దెబ్బ తగిలితే మాత్రం కోలుకోలేం అని ప్రజలు గ్రహిస్తున్నారు. ధరలు పెరిగిన సందర్భాల్లో ప్రభుత్వం ధరలు నిర్ణయించడమే కాక సహకార సంఘాల ద్వారా, ప్రభుత్వ ప్రత్యేక అమ్మకపు దుకాణాల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు సరుకులు అందించాలి. వ్యాపారస్తుల సరుకుల నిల్వపై అధికారుల నియంత్రణ ఉండాలి. నియంత్రణకు మించి సరుకులు ఉంటే వ్యాపారస్తులు వాటిని అనివార్యంగా మార్కెట్లోకి విడుదల చేయాలి. సరుకులు మార్కెట్లోకి రాగానే గత ధరలకు ... ఈ ధరలకు పెద్ద తేడా లేకుండా అమ్మకాలు జరగాలి. ప్రతి మార్కెట్లో, కిరాణం షాపు ముందు ధరల బోర్డు పెట్టాలి. దాన్ని తప్పకుండా అమలుపరచాలి.

# ధిక్కార స్వరంతో గులాబీ నేతలు


హైదరాబాద్, ఆగస్టు 8 :: అసెంబ్లీ సీట్లని అధిష్టానం అంటున్నా?




ఎన్నికల ముంగిట్లో? అధికార బీఆర్ఎస్‌లో మునుపెన్నడూ లేని కొత్త తరహా వాతావరణం కనిపిస్తోంది. ఇన్నేళ్ళు అధిష్టానం ఎంపిక చేసిన వాళ్ళే అభ్యర్థులు, వాళ్ళు ఇచ్చిందే టిక్కెట్. కానీ? ఇప్పుడు మాత్రం పార్టీలో అసమ్మతి స్వరాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. ఇంకా చెప్పాలంటే?. అధినాయకత్వానికే అల్టిమేటమ్ ఇచ్చే రేంజ్‌లో ఉన్నాయట అసంతృప్త స్వరాలు. సిట్టింగ్‌ని మీరు పీకేస్తారా? లేక టిక్కెట్ ఇచ్చాక మమ్మల్నే పీకమంటారా అంటూ ఓ రేంజ్‌లో వాయిస్ పెంచుతున్నట్టు తెలిసింది. అధిష్టానం ఆల్రెడీ ఎంపిక కసరత్తు మొదలుపెట్టేసిందని, ఈనెలలోనే తొలి జాబితా విడుదల ఉంటుందని ప్రచారం జరుగుతున్న తరుణంలో ఇక ఏ మాత్రం ఆలస్యం చేసినా?. దెబ్బే పోతామనుకుంటూ కార్యకలాపాలు ముమ్మరం చేశారట వివిధ నియోజకవర్గాల్లో అసంతృప్తులు. ఓవైపు సిట్టింగ్‌లకే అదంతా జాన్తా నై. మేం చెప్పినట్టు చేయకుంటే.. తర్వాత జరిగే పరిణామాలకు మా బాధ్యత లేదంటూ చెలరేగిపోవడం అధిష్టానానికి తలనొప్పిగా మారిందట. కొన్ని చోట్ల అసంతృప్తులంతా ఒక్కటై ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా లాబీయింగ్ మొదలుపెడితే?. మరికొన్ని చోట్ల ఎవరికి వారుగా ప్రయత్నాలు చేసుకుంటున్నారట. చొప్పదండిలో సిట్టింగ్ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్‌కు వ్యతిరేకంగా అసమ్మతి స్వరాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. ఈ రిజర్వ్‌డ్ స్థానంలోని మూడు మండలాల్లో వెలమ, రెడ్లకు, ఒక మండలంలో బీసీ నాయకులకు గట్టి పట్టుంది. అభ్యర్థి ఎంపిక నుంచి గెలుపుదాకా తెరవెనక పాత్ర వీరిదే ఉంటుంది. ఈ లాబీనే గతంలో సిట్టింగ్‌గా ఉన్న బొడిగె శోభకు కాదని రవిశంకర్‌కు టిక్కెట్ ఇప్పించిందన్నది లోకల్ టాక్. గెలిచాక రవిశంకర్ కూడా తమ మాట వినడం లేదంటూ? ఇప్పుడు బండపల్లి యాదగిరికి ఇప్పించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్టు తెలిసింది. రవిశంకర్ ఎమ్మెల్యే అయ్యాక తమలో తమకే తంపులు పెట్టే ప్రయత్నం చేశారన్నది ఆ లాబీ ప్రధాన ఆరోపణ. అటు రామగుండంలో కోరుకంటి చందర్‌కు టిక్కెట్ ఇవ్వవద్దంటూ గట్టిగానే మాట్లాడుతున్నారట అసమ్మతి నాయకులు. ఇక్కడ కందుల సంధ్యారాణి, మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కార్మిక నాయకుడు రాజిరెడ్డి, కార్పొరేటర్ దంపతులు టిక్కెట్ ప్రయత్నాల్లో ఉన్నారు. ఐదుగురూ కలిసి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పాదయాత్ర సైతం చేసి కలకలం రేపారు. తాజాగా ఈ గ్రూప్ నుంచి మరో ప్రతిపాదన కూడా గులాబీ అధిష్టానానికి వెళ్ళినట్టు తెలిసింది. మాలో ఎవరో ఒకరికి టిక్కెట్ ఇచ్చినా? అంతా కలిసి పని చేస్తాం తప్ప సిట్టింగ్‌కి మాత్రం ఇవ్వవద్దని అంటోందట అసమ్మతి వర్గం. ఇక మహబూబాబాద్‌లో శంకర్ నాయక్‌కు వ్యతిరేకంగా స్వరాలు వినిపిస్తున్నాయి. కేడర్‌ని అస్సలు పట్టించుకోవడం లేదని, ఆయనకు సీటిస్తే.. సహకరించే ప్రసక్తే లేదంటున్నారట ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు.ఇటు కల్వకుర్తిలో జైపాల్ యాదవ్ కు మళ్ళీ పోటీ చేసే అవకాశం ఇవ్వవద్దని నేతలు అంతా ఒక్క తాటిపైకి వచ్చారు. అవసరమైతే? ఆయన మీద స్వతంత్ర అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకుంటామంటోంది అసమ్మతి టీమ్. తాజాగా రంగారెడ్డి జిల్లాలోని ఓ ఫామ్ హౌస్ లో ఎమ్మెల్యే జైపాల్ కో హటావో , కల్వకుర్తి బీఆర్ఎస్ కో బచావో అంటూ నియోజకవర్గంలోని అసమ్మతి నాయకులంతా సమావేశమవడంపై హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది.ఉమ్మడి నల్గొండ జిల్లాలో కూడా కొన్ని చోట ఇలాంటి వాతావరణమే ఉంది.కోదాడ లో కూడా అదే పరిస్థితి ఉంది. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ని మార్చాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఆయన స్థానంలో తన పేరు పరిశీలించమని అడుగుతున్నారట పెరిక సామాజిక వర్గానికి చెందిన వనపర్తి లక్ష్మీనారాయణ. ఇప్పటికే ఆయన భార్య శిరీష కోదాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. నియోజకవర్గంలో తన సామాజికవర్గ ఓట్లు ఎక్కువగా ఉన్నందున తనకే టిక్కెట్ ఇవ్వాలన్నది ఆయన డిమాండ్ అట. దేవర కొండలో రవీంద్ర నాయక్‌కు మళ్ళీ ఛాన్స్ ఇవ్వవద్దని ఆ నియోజకవర్గ నేతలు అధిష్టానాన్ని కోరడం కూడా గులాబీ పార్టీలో కలకలం రేపుతోంది. ఇలా ఎక్కడికక్కడ సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వవద్దంటూ అసమ్మతి వర్గాలు బలపడటం, సవాల్ విసిరే స్థాయిలో మాట్లాడటం చూస్తుంటే? పార్టీలో కొత్త కల్చర్ పెరుగుతున్నట్టు ఉందంటున్నారట సీనియర్ లీడర్స్. అసమ్మతులను అధిష్టానం బుజ్జగించి దారికి తెచ్చుకుంటుందా లేక తొక్కిపెడుతుందా అన్నది చూడాలంటున్నారు పార్టీ లీడర్స్.

# ఢిల్లీలోనే కమలం ఆపరేషన్

హైదరాబాద్, ఆగస్టు 8: తెలంగాణలో ఎలాగైనా ఈసారి పాగా వేయాలనుకుంటున్న బీజేపీ ఆ దిశగా వ్యూహాలు రచిస్తోంది. దీనిలో భాగంగా రోజుకో సరికొత్త నిర్ణయం తీసుకుంటూ భారతీయ జనతా పార్టీ.. అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. మరికొన్ని నెలల్లో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయాత్తవుతున్న కాషాయ పార్టీ.. తెలంగాణ నాయకత్వ మార్పు నుంచి సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది.




ఇప్పటికే మిషన్ 75 పేరుతో ఆపరేషన్ స్టార్ట్ చేసిన బీజేపీ ఒక్కొక్క నాయకుడు ఏ ఏ పని చేయాలి? ఎలా ప్రజల్లోకి వెళ్లాలి..? పార్టీ విస్తరణ.. బలమైన నాయకత్వం.. ఎన్నికల్లో పోటీ.. ఇలా అన్ని అంశాలపై బ్లూ ప్రింట్లు ఇస్తూ మరి అధిష్టానం రోజూ మానిటరింగ్ చేస్తోంది. అయితే, ఈ తతంగమంతా మొత్తం కూడా ఢిల్లీలోనే జరుగుతుంది. దీనికి సంబంధించి ఢిల్లీలో ఒక వార్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు అగ్రనేతలు..గతవారం కేంద్ర మంత్రి బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇంట్లో అమిత్ షా ప్రత్యేక బేటీ జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర, జాతీయ నాయకులు పాల్గొన్నారు. ఈ మీటింగ్‌లో అమిత్ షా తెలంగాణ నాయకులకు పార్టీ అధికారంలోకి రావడం కోసం ఎలా ముందుకు పోవాలి అనేదానిపై నేతలకు దిశ నిర్దేశం చేసినట్టుగా సమాచారం.. అందులో భాగంగా ఇక నుంచి కీలక భేటీలన్నీ ఢిల్లీలోనే జరపాలని అమిత్ షా నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ముఖ్యమైన మీటింగ్ అయిన ఇక నుంచి ఢిల్లీనే వేదిక అని తెలుస్తోంది. అంతేకాదు ఇంటర్నల్ ఇష్యూస్ ఏమున్నా గానీ పార్టీ మీటింగ్ లో మాట్లాడాలని.. పార్టీ నిర్ణయం దాటి ఎవరు అనవసరపు కామెంట్స్ చేయొద్దని చాలా సీరియస్‌గా చెప్పినట్టు తెలుస్తుంది. ఎన్నికల వేళ రాష్ట్రలో ఎలాంటి స్ట్రాటజీ ప్లే చేయాలాన్న ఇట్టే ప్రభుత్వానికి తెలిసిపోతుందనే ఉద్దేశంతోనే ఢిల్లీలో ఆపరేషన్ జరపాలనే నిర్ణయం జరిగినట్టుగా చెప్తున్నాయి కాషాయ పార్టీ వర్గాలు.. అలా కాకపోయినప్పటికీ.. స్ట్రాటజీ అమలు చేసే విషయంలో నాయకులకు కీలక సూచనలు చేయడానికి ఢిల్లీ అయితే బాగుంటుందని అగ్రనేతల అభిప్రాయమని తెలుస్తోంది.ఇక పార్టీలో జాయినింగ్‌కి సంబంధించిన అంశం కూడా చాలా సీక్రెట్‌గా మెయింటైన్ చేస్తున్నారు బీజేపీ పెద్దలు.. ఎవరితో చర్చలు జరుపుతున్నారు.. ఎవరు పార్టీలో జాయిన్ అవుతున్నారు..? అనే అంశాన్ని ఒక సీక్రెట్ ఆపరేషన్ లాగా కొనసాగిస్తున్నారని టాక్.. ఢిల్లీలో పార్టీలో జాయిన్ అయ్యే వరకు కూడా వారి పేర్లను ఎక్కడా కూడా బయట బహిర్గతం చేయడం లేదు. కేవలం పెద్ద ఎత్తున జాయినింగ్స్ ఉంటాయి అన్న దానిపై మాత్రమే లీకులు ఇస్తున్నారని.. కానీ, చేరడం మాత్రం పక్కా అంటూ బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి.మొత్తనికి రాష్టంలో గ్రాఫ్ తగ్గిందనుకున్న బీజేపీ కొత్త కొత్త వ్యూహలతో సరికొత్త ప్రాణాళికతో మళ్లీ బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం తామేనని.. ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలనే ప్రయత్నం చేస్తున్నట్లు.. దీనిలో భాగంగా బీజేపీ అధిష్టానం రూట్‌మ్యాప్ సిద్ధం చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే, కమలం పార్టీ ఇందులో సక్సెస్ అవుతుందో లేదో చూడాలి మరి..

# గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలి

## తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తాసిల్దార్ కు వినతిపత్రం



బోనకల్ ఆగస్టు 8 ప్రజా పాలన ప్రతినిధి:ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడిగించాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాన్ని దరఖాస్తు చేసుకోగలరని ప్రభుత్వం జీవో పాస్ చేసింది కానీ ఈ పథకానికి దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం వారు గడువు తేదీ ది07-08-2023తేదీ నుండి 10-08-2023 వరకు మాత్రమే ప్రకటించారు ఈ మూడు రోజుల వ్యవదిలో దరఖాస్తు చేసుకొనుటకు సమయం సరిపోనందున దీనిని ఈ నెలాఖరు వరకు కూడా దరఖాస్తు చేసుకొనుటకు సమయం పొడిగించాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. అదేవిధంగా పాత రేషన్ కార్డు మీద ఒక్కొక్క ఇంట్లో ముగ్గురు, నలుగురు వివాహం అయిన వారు వున్నారు కావున వారు కొత్త రేషన్ కార్డు దరఖాస్తు చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్త రేషన్ కార్డులు ఇప్పటివరకు ఇవ్వలేదనీ ,రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి అర్హత కలిగి ఉండి ఇంటిలో ఉన్న వారికి గృహలక్ష్మి పథకాన్ని ఇవ్వవలసిందిగా అలాగే ఇల్లు నిర్మించుకొనుటకు స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించుకొనుటకు గృహలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని మండల తహసీల్దార్ మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సాధినేని హనుమాంతారావు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ, రాష్ట్ర గిరిజన సంఘం కార్యదర్శి బానోత్ శివలా నాయక్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్, మండల నాయకులు తుళ్లూరు కొండలు, మరీదు. బరకయ్య, మామిళ్ళ కోటేశ్వరరావు, తూము. పురుషోత్తం, చంద్ర ప్రసాద్, యేసుపోగు నాగేశ్వరరావు, మండేపూడి గొర్కే, యనమద్ది అదెయ్య, గొల్లపల్లి నాగమల్లేశ్వరావు, సాతెల్లి. ఈశ్వరచారి, మందాసురేందర్, పులగం హనుమంతరావు, తాళ్లూరి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటాం: అవినాష్ రెడ్డి



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: ఆపదలో ఉన్న ప్రతీ పేద కుటుంబాన్ని ఆదుకుంటాంమని షాబాద్ జెడ్పిటీసీ పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. గత కొంత కాలంగా అస్వస్థతకు గుర్కెన కొమరబండ గ్రామానికి చెందిన రైతు మల్కపురం నర్సింలు కుటుంబాన్ని పరామర్శించారు. భార్య నిర్మలమ్మ,కుమారుడు భవధీష్ లను ఓదార్చారు. నర్సిములు అనారోగ్య పరిస్థితుల మీద ఆరా తీసి వెంటనే కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. నర్సింలు కుటుంబానికి వెంటనే రైతుబంధు అందేలా చూడాలని వ్యవసాయ అధికారులకు అలాగే సర్పంచ్ వేశాల చంద్రశేఖర్ను ఆదేశించారు. రానున్న రోజుల్లో నరసింహులు కుటుంబానికి మరింత అండగా నిలుస్తామని అవినాష్ రెడ్డి హామీ ఇచ్చారు. మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కేసారం సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి, నాయకులు రంగదాసు, అంజయ్య, మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోపాల్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోతే హైదరాబాద్ ను దిగ్బంధనం చేస్తాం: రెడ్డి సంఘాల ఐక్యవేదిక



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోతే రాష్ట్ర రాజధాని హైదరాబాదును దిగ్బంధనం చేస్తామని రెడ్డి సంఘాల ఐక్యవేదిక హెచ్చరించింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక చైర్మన్ గోపు జైపాల్ రెడ్డి మాట్లాడారు. 2018 ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ రెడ్డి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తూ వస్తున్నారని విమర్శించారు. అగ్రకులాలలో సైతం పేదలు ఉన్నారని వారిని ఆదుకునేందుకు కార్పొరేషన్ లు అవసరమని అన్నారు. ఈనెల చివరి వరకు కార్పొరేషన్ ప్రకటించకపోతే హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి నగరాన్ని దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. బహిరంగ సభలో భవిష్యత్ కార్యక్రమం సైతం ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు రెడ్డి సంఘాల నాయకులు నవల సత్యనారాయణ రెడ్డి,బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి,పిట్ల శ్రీనివాస్ రెడ్డి,నల్ల సంజీవ రెడ్డి, కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం పంజీ శ్యాం ప్రసాద్



బోనకల్, ఆగస్టు 08 ప్రజా పాలన ప్రతినిధి:కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదంటూ ఓ తాపీ మేస్త్రి కుమారుడు నిరూపించాడు. నిరుపేద కుటుంబంలో జన్మించి చదువులో కష్టపడి లక్ష్యాన్ని సాధించడంలో మట్టిలో మాణిక్యం లాగా నిలిచాడు. మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన పంజి శ్యాం ప్రసాద్ ఆదివారం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎస్సై ఫలితాలలో తాను ఎస్సైగా ఉద్యోగం సాధించాడు. తండ్రి తాపీ పని చేసుకుంటూ ఓవైపు చిన్నపాటి వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న పంజి జగన్ మోహనరావు-లేయమ్మ దంపతుల కుమారుడు పంజీ శ్యామ్ ప్రసాద్ ఎస్సైగా ఎంపిక కావడం తల్లిదండ్రులకు ఎంతో గర్వకారణంగా నిలిచాడు .శ్యామ్ ప్రసాద్ ప్రాథమిక విద్య స్వగ్రామమైన జానకిపురంలో పూర్తి చేసి డిప్లొమా గూడూరు సిరామిక్,బిటెక్ జేఎన్టీయూ హైదరాబాదులో పూర్తిచేశాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు చదువు నేర్పిన గురువుల ప్రోత్సాహం కూడా ఉండి ఎలాగైనా ఎస్సై కావాలని తలంచి నిత్యం చదువుకి ప్రోత్సాహం ఇస్తూ, ప్రతిరోజు గ్రంథాలయంకు వెళ్లి చదువుకుంటూ ఎస్సై పరీక్ష రాశాడు. శ్యామ్ ప్రసాద్ 241 మార్కులు సాధించి ఎస్సీ కేటగిరిలో ఎస్సై పోస్టుకు ఎంపిక అయ్యాడు. కష్టంతో కాదు ఇష్టంతో చదివితే ఏ ఉద్యోగమైనా సాధించవచ్చని శ్యాం ప్రసాద్ నిరూపించాడు, చిన్నప్పటి నుంచి తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధించానని శ్యామ్ ప్రసాద్ అన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన తమ బిడ్డ ఎస్సై ఉద్యోగం సాధించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తల్లిదండ్రులు,బాబాయి- పిన్నిలు గ్రామ పెద్దలు అభినందించారు.

## మార్కెట్ యార్డులో దళారులు నుండి మిర్చి రైతులు ఆదుకోవాలి: టిడిపి





మధిర ఆగస్ట 8 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మార్కెట్ యార్డులో దళార్ల నుండి రైతుల నుంచి మిర్చిని సక్రమంగా కొనుగోలు చెయ్యాలి-దళారుల జోక్యాన్ని నివారించాలి-టి.డి.పిలి-రైతుల నుంచి మిర్చిని కొనుగోలు చేసే విషయంలో నిబంధనలను పాటించటం లేదని,దళారుల జోక్యం పెరిగి సరైన ధర లభించక రైతులు నష్టపోతున్న వైనం మీడియా కథనాల ద్వారా తెలుసుకొన్న టి.డి.పి నాయకులు స్పందించారు.లిరాష్ట్ర నాయకుడు చేకూరి.శేఖర్ బాబు,పార్లమెంటు ఉపాధ్యక్షుడు మల్లాది.హనుమంతరావు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు ప్రభుత్వమంటే ఇదేనా?అని ప్రశ్నించారు,మిర్చిని మార్కెట్ యార్డులో కాకుండా ఇతర ప్రాంతాల్లో ఖాటా వెయ్యటం..తమకు తోచిన విధంగా ధర నిర్ణయం చెయ్యటం సరైన పద్ధతి కాదని,ఇది ముమ్మాటికీ రైతులను దోపిడీ చేసి దళారులకు కొమ్ము కాయటమేనని మండిపడ్డారు,అధికారులు మార్కెట్ యార్డు పాలకవర్గం సరైన రీతిలో స్పందించి కొనుగోళ్ళు సక్రమంగా జరిగేలా..రైతుకు గిట్టుబాటు ధర లభించేలా చూడాలని డిమాండ్ చేశారు.లిఈ ప్రకటన చేసిన వారిలోనాయకులువేమూరి.సునీల్, వంగాల.రామకోటి, మార్నీడి. పుల్లారావు,చెరుకూరి.కృష్ణారావులి తదితరులు పాల్గొన్నారు

## ఆధునిక చికిత్స పద్ధతులతో మెరుగైన వైద్య సేవలు : డాక్టర్ చందన్ కుమార్




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): నానాటికి అందుబాటులోకి వస్తున్న ఆధునిక చికిత్స పద్ధతులతో రోగులకు మెరుగైన వైద్య సేవ అందించగలుగుతున్నట్లు గ్లెనిగల్ గ్లోబల్ ఆసుపత్రి సీనియర్ హేపటాలజిస్ట్ డాక్టర్ చందన్ కుమార్ అన్నారు. మంగళవారం ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఈఓ రియాజ్ ఖాన్, అమర్ నాథ్ లతో కలసి ఇటీవల నిర్వహించిన కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స వివరాలను వెల్లడించారు. నగరంలోని మల్లేపల్లి కి చెందిన లియాకత్ భార్య ఆఫ్రిన్ (36) జన్యుపరమైన సమస్యతో తీవ్ర అనారోగ్యానికి గురవగా,నగరంలోని వివిధ ఆస్పత్రులలో సంప్రదించినా ప్రయోజనం లేకపోవడంతో గ్లెనిగల్ గ్లోబల్ ఆసుపత్రిని సంప్రదించారని తెలిపారు. పూర్తిస్థాయి వైద్య పరీక్షల అనంతరం జన్యుపరమైన సమస్య కారణంగా లివర్ పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించామని చెప్పారు. లివర్ మార్పిడి ద్వారానే ఆమె జీవించే అవకాశం ఉందని కుటుంబ సభ్యులకు వివరించడంతో వారి అనుమతించారని చెప్పారు. భర్త లియాకత్ నుంచి సేకరించిన కాలయాన్ని ఆమెకు అమర్చినట్లు చెప్పారు. కేవలం మూడు రోజులు మాత్రమే జీవించే అవకాశం ఉన్న ఆమెకు సుమారు పదిమంది వైద్యుల బృందంతో శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. రెండు నెలల క్రితం చికిత్స కాగా ప్రస్తుతం ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉందని అన్నారు. గ్లోబల్ వైద్యుల వల్లే తాను జీవించి ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజగోపాల ఆచార్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన మానవ మృగం




వేడ్చల్ జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని బాలాజీ నగర్ నడిబొడ్డున మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన మానవ మృగం. రోడ్డుపై నడుచుకుంటూ ఇంటికి వెళుతున్న యువతి పై అమానుషంగా దాడి చేసి వివస్త్రతను చేసిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది కుషాయిగూడ ఏసిపి వెంకట్రెడ్డి డిఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ కార్పొరేషన్ లోని బాలాజీ నగర్ లో పెద్ద మారయ్య (30) అతని భార్య నలుగురు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. మారయ్య బండరాళ్లు కొడుతూ కూలి పని చేసుకుని జీవనం కొనసాగించేవాడు. చేసేది కూలి పని కావడంతో మద్యానికి అలవాటు పడి తరచుగా గొడవలు పడుతుండేవాడు. అదేవిధంగా ఆదివారం రాత్రి మారయ్య మద్యం సేవించి తన తల్లితో దుకాణానికి వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డున నడుస్తూ వెళ్తున్న యువతిని అనుకోకుండా ఢీకొన్నాడు. యువతి కళ్ళు కనిపించడం లేదా అని అనడంతో మద్యం మత్తులో ఉన్న మారయ్య కోపగ్రస్తుడై యువతితో అసభ్యంగా మాట్లాడుతూ యువతి మీదికి వెళ్తూ దురుసుగా ప్రవర్తించాడు. ఆత్మరక్షణ నిమిత్తము యువతి మారయ్యను నెట్టివేసింది. దానితో మరింత కోపం పెంచుకున్న మారయ్య యువతి అని కూడా చూడకుండా మద్యం మత్తులో మృగంలో మారి యువతి ఒంటిపై దుస్తులను లాగేశాడు. ఇది అంతా గమనిస్తున్న మారయ్య తల్లి పక్కనే ఉండి కూడా కొడుకుని అడ్డుకోవడానికి ముందుకు రాకపోగా. అటుగా వెళుతున్న సదురు మహిళ దాడిని అడ్డుకొని ప్రశ్నించినందుకు ఆమె పైన దాడి చేశాడు. యువతిని 15 నిమిషాల పాటు నగ్నంగా రోడ్డుపై నిల్చబెట్టాగ సిగ్గుతో బాధపడుతూ రోదిస్తున్న ఏ ఒక్క స్థానికుడు అడ్డుకోవడానికి ముందుకు రాలేదు. మారయ్య అక్కడి నుండి వెళ్లి పోయాక స్థానిక మహిళలు యువతి శరీరాన్ని కవర్లతో కప్పి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. వెంటనే సమాచారం తెలుసుకున్న పోలీ సులు ఘటన స్థలానికి చేరుకుని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుని గుర్తించి అరెస్టు చేసి సోమవారం నిందితుడు మార య్యను రిమాండుకు తరలించామని తెలిపారు.

## మైనార్టీ రుణాల లబ్ధిదారులు ఎంపిక

ఎర్రుపాలెం ఆగస్టు 8 (ప్రజాపాలన ప్రతినిధి) మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎండిఓ శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో సోమవారం మాట్లాడుతూ మైనార్టీ యాక్షన్ ప్లాన్ 2002 బి23 సంవత్సరమునకు గాను లబ్ధిదారు ఎంపిక జరుప నిర్ణయించేమని టిఎస్ ఓ బి ఎంఎం ఎస్ నందు రిజిస్ట్రేషన్ చేసుకున్న దరఖాస్తుదారుల నుండి 6 యూనిట్లుగాను లబ్ధిదారుల ఎంపిక జరుగునని ఆగస్టు 10 తారీకున గురువారం ఉదయం 10 గంటలకు ఎర్రుపాలెం రైతువేదికనందు 2023 సంవత్సరంలో లోన్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరూ నిర్నిత సమయంలో రైతు వేదిక నందు తప్పక పాల్గొనగలరని తెలిపారు.

## బిఎస్ పి మండల కమిటి ఎన్నిక

చేవెళ్ళ,ఆగస్టు 08 (ప్రజా పాలన):బహుజన్ సమాజ్వాది పార్టీ చేవెళ్ల మండల కమిటీని ఎన్నుకున్నారు. బీఎస్పీ మండల పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ ఇంచార్జ్ తప్ప కృష్ణ హాజరయ్యారు. ఆయన సమక్షంలో చేవెళ్ల మండల కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా ఆలూరు గ్రామానికి చెందిన బి. అనంత రాములు గుండాల గ్రామానికి చెందిన చాకలి శ్రీనివాస్ ను, ఉపాధ్యక్షులుగా, కౌకుంట్ల గ్రామానికి చెందిన జంగిలి బిక్షపతిని సెకరేటరీగా, బస్సేపూర్ గ్రామానికి చెందిన యిస్తారి శ్రీనివాసును ట్రెజరర్ గా, దామరగిద్ద గ్రామానికి చెందిన బోడ యాదయ్యను జాయింట్ సెక్రటరీలుగా తంగడపల్లి గ్రామానికి చెందిన నేలట రవీందర్ ఆలూరు గ్రామానికి చెందిన మొక్రారము వెంకటేష్ తంగేడి పల్లి గ్రామానికి చెందిన చేవెళ్ల రాములు చేవెళ్ల గ్రామానికి చెందిన ప్రభు తదితరులతో బహుజన్ సమాజ్వాది పార్టీ చేవెళ్ల మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం మండల అధ్యక్షులు అనంత రాములు మాట్లాడుతూ... బి ఎస్ పి పార్టీ తమపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ కి ఘనంగా నివాళులు



మంచిర్యాల బ్యూరో, అగస్టు 08, ప్రజాపాలన : ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ప్రజాసంఘాల నాయకులు మంగళవారంఆయన చిత్రపటానికి పుల మాల వేసి నివాళులు అర్పించి, ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, శ్రద్ధంజలి గటించారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద గననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ గద్దర్ లేని లోటు ఎవరు తీర్చ లేరని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఉద్యమాల ద్వారానే సాధ్యమని భావించి, కాలుకు గజ్జె కట్టి, చేతిలో కర్రతో, భుజాన గొంగళి వేసుకొని, ఆడుతూ తన పాట తో, తన గొంతు తో ప్రజలను, యువతను, విద్యార్థులను ఐక్యం చేసి ఉద్యమాలను ఉధృతలాగించారని అన్నారు. విద్యార్థుల్లో విద్యార్థి లాగా, యువతలో యువకుడిల ప్రజలందరిలో కలుస్తూ, ప్రజా సమస్యలపై సందర్భాన్ని బట్టి పాటను ఐకట్టి కైకట్టి పాట పడేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దుర్గం సిద్ధార్థ, రామ్మూర్తి, దుర్గం రాజేష్, కుమార స్వామి , జూ మిడి కుమారు, పదాల రామన్న, చిప్పకుర్తి శ్రీనివాస్, జూమిడి గోపాల్,రేగుంట వృద్దుల నారాయణ క్రాంతి కుమార్,శ్రీమన్నారాయణ బచ్చలి ప్రవీణ్, పురేళ్ల నీతిష్, దుర్గం స్వామి, చీరాల వంశీ,జాడి రాజేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ లో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్లకు ఇళ్ల స్థలాల మంజూరు కొరకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన శ్రీనాథ కృష్ణంరాజు





మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ప్రతినిధి :మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ఇండ్లు లేని మున్సిపల్ వర్కర్లకుఇల్లు మంజూరు చేయుట గురించి వినతిపత్రము సమర్పించిన శ్రీనాథ కృష్ణంరాజు ఘట్కేసర్ కొండాపూర్ మున్సిపాలిటీ వర్కర్స్ కు ఇండ్లు లేవని వారికి ఇళ్ల స్థలాల కోసం ఘట్కేసర్ కొండాపూర్ కు చెందిన బి ఆర్ వి పార్టీ నాయకులు శ్రీనాథకృష్ణంరాజుఘట్కేసర్ కొండాపూర్ సర్వేనెంబర్ 257 లో గల ప్రభుత్వ స్థలం లో ఇళ్ల నిర్మాణం కొరకు స్థలాన్ని మంజూరు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఇళ్ల స్థలాల కోసం రెండోసారి అప్లికేషన్ ఇచ్చి రావడం జరిగింది దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ పాత పట్టాలు ఉన్నవారందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంకా స్థలం ఉంటే ఇల్లు లేని వారికి ఇంటి స్థలం కేటాయించాలని ఘట్కేసర్ మండల్ తహసిల్దార్ కు తెలియపరుస్తానని మున్సిపల్ వర్కర్లు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద నాగమణి చిన్న నాగమణి భాగ్యమ్మ సుక్కమ్మ స్వప్న అంజమ్మ బాలయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు .

# కోళ్ల వ్యర్ధాలు,చెత్తతో డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న పోల్కంపల్లి నాగులమ్మ చెరువు



ఇబ్రహింపట్నం ఆగస్టు తేదీ 8 ప్రజాపాలన ప్రతినిది: ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి నాగులమ్మ చెరువు నుండి వస్తున కల్వెట్ వాటర్ లో కోళ్ల వ్యర్ధాలను,చెత్త చెదారాన్ని వేస్తూ వాటర్ను కలుషితం చేస్తారు చికెన్ సెంటర్ నిర్వాహకులు, కొంతమంది గ్రామస్తులు కూడా పెద్ద మొత్తంలో కలుపుతున్నారు. చెరువు పక్కనే గృహాలు ఉండటంతో దుర్వాసన వెదజల్లుతూ ముక్కుపుటాలు అదిరిపోయి, ప్రయాణికులు రహదారి వెంబడి ప్రయాణం చేయాలంటేనే జంకుతున్నారు. ఈ వ్యర్ధాల దుర్వాసన తో చెరువులోని చేపలు,నీరు, గాలి తీవ్రంగా కలుషితమవుతూ, ఈగలు దోమలు నివాసం ఏర్పరచుకొనడంవల్ల గ్రామ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని గునుకుల మల్లేష్ తోపాటు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్వాహకులకు కోళ్ల వ్యర్థాలు,చెత్తను చెరువులో వేయవద్దని వారించినా ఆగడం లేదని స్థానికులు అంటున్నారు. పోల్కంపల్లి గ్రామ చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా కోళ్ల వ్యర్థాలను ద్విచక్ర వాహనాలపై ఆటోలలో తీసుకు వచ్చి చెరువులో వేస్తున్నారు. దీంతో దుర్వాసనతో నీరు,గాలి కలుషితమవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు విన్నవించినా గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ ను తలపిస్తున్న నాగులమ్మ చెరువు లో వ్యర్ధాలను వేస్తున్న వారెవరో తెలుసుకుని చెరువులో ఎలాంటి వ్యర్థ పదార్థాలు కలుస్తున్నాయో పరిశీలించి వారికి నోటీసులు జారీ చేయాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కోళ్ల వ్యర్థాలతో చెరువులలోని నీరు కలుషితమై తమ బోర్లలో కూడా దుర్వాసనతో కూడిన భూగర్భ జలం వస్తున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు చెరువును పరిశీలించి దాఖలాలు ఇంతవరకు లేవు. చెరువులో వ్యర్థాలు వేయకుండా తగిన చర్యలు తీసుకుని పోల్కంపల్లి గ్రామానికి ప్రాణాధారమైన నాగులమ్మ చెరువును పంచాయతీ పాలకవర్గం సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చెరువును కలుషితమ కాకుండా కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## ముత్తంగిలో ప్రైవేటు బస్సు డ్రైవర్ల ఆగడాలు



హైదరాబాద్ 7 ఆగస్టు ప్రజాపాలన: ప్రైవేటు బస్సు డ్రైవర్ ల ఆగడాలు పెరిగిపోయాయని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తంచేశారు. వాహనాల రేసులో పాల్గొన్నట్లు రోడ్డు పై నాలుగు వరుసలలో ఒకే కంపెనీకి చెందిన బస్సు డ్రైవర్ లు అతివేగంగా నడిపి ఇతర వాహనదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు వాహనదారులు తమ అసహాయతను వ్యక్తం చేస్తున్నారు. ఎం.ఎస్.ఎన్.ఓ. లాబోరేటరి ప్రైవేటు లిమిటెడ్ పాశమైలారం అనే కంపెనీ కి చెందిన బస్సు డ్రైవర్ లు ఇతర వాహనాలకు దారి ఇవ్వకుండా ముత్తంగి ప్రాంతంలో బస్సు లను ఇష్టం వచ్చినట్లు రోడ్డు పై పరిగెత్తిస్తున్నారని తోటివాహన దారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చాలా మంది అభిప్రాయం.అవుటర్ రింగ్ రోడ్డు జంక్షన్ అయిన ముత్తంగి ప్రాంతంలో నిత్యం ఇదే తంతు జరుగుతుందని పలువురు వాహనదారులు తెలిపారు. అనేక భారీ వాహనాలు మరియు ఇతర రాష్ట్రాలకు వెళ్లే వాహనాలతో హెూటల్ల తో నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిపై వాహనాలను అదుపు చేయాల్సిన ట్రాఫిక్ పోలీసులు కనుచూపు మేర కనిపించడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తంచేశారు. ఎంతో రద్దీ గా ఉండే ముత్తంగి ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు పట్టి పట్టనట్లు ఉంటున్నారని పెండింగ్ చాలాన్ల మీద ఉన్న ధ్యాస ట్రాఫిక్ జాం మీద వేగ పరిమితి లేకుండా నడిపే వాహనాలపై లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ట్రాఫిక్ డిపార్ట్మెంట్ పై అధికారులు దృష్టి సారించి ముత్తంగి ప్రాంతంలో అతి వేగంగా నడిపి ఇతరులకు ఇబ్బందులకు గురిచేస్తున్న వాహన డ్రైవర్ లను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.

## పాడి రైతులు పశు ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మధిర రూరల్ ఆగస్టు 8 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో చిలుకూరు, రొంపిమళ్ళ గ్రామాలలో పశు వైద్యాధికారి అన్వేష్ గారి ఆధ్వర్యంలో వైద్య శిబిరంలో చిలుకూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి నిడమానూరు సంధ్యా పడ్డలకు నట్టల నివారణ మాత్రలు నోటి ద్వార వేసి శిబిరాన్ని ప్రారంభించినారు ఈ సందర్భంగా పశు ఆరోగ్య వైద్య శిబిరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరినారు ఈ శిబిరాలలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, నులిపురుగులు వ్యాధి నివారణ మందులు పంపిణీ చేసినారుఈ వైద్య శిబిరాలలో పాడి పశు పోషకులను ఉద్దేశించి డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ పశువుల వ్యాధులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉంటూ, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ఉండాలని, వైద్యుల సలహాతో సూచనలు పాటించాలని ముఖ్యంగా పశువులలో నట్టలు, గాలికుంటు వ్యాధి వలన పశువుల్లో ఉత్పాదిక శక్తి సామర్థ్యం కుంటుపడి క్షిణిస్తాయని, వ్యాధి నివారణ వలన ఆరోగ్యంగా ఉంటాయని, పాలిచ్చే పశువులు అధిక దిగుబడి నిస్తూ సకాలంలో పునరుత్పత్తికి వస్తాయని, అన్ని పశువులకు నివారణ టీకాలు వేయించాలని ఈ సందర్భంగా కోరినారుఈ కార్యక్రమంలో వి ఎల్ ఓ లు రఫి మహమ్మద్, లక్ష్మణ రావు, కొండలరావు, రమేష్, లు జాన్ బీ, కరీమూన్, భాస్కర్, లక్ష్మీ చంద్రిక సాయి, వెంకటేశ్వర్లు, గోపాల మిత్రులు సురేష్ వలరాజు అప్పారావు బోసు తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ లీడర్ డెవలప్మెంట్ మెంబర్ ఇన్చార్జి సూరంపల్లి రామారావును ఘనంగా సన్మానించిన జవ్వాజీ ఆనందరావు



మధిర ఆగస్టు 8 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవాజి ఆనంద రావు ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ లీడర్ డెవలప్మెంట్ మెంబర్ ఇన్చార్జి గా నియమితులైన సూరంపల్లి రామారావు మధిర వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కేంద్ర మంత్రివర్యులు రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయం జవ్వాజీ ఆనందరావు ,నాయకులు ఘన స్వాగతం తెలుపుతూ పూలు శాలవలతో సన్మానించి అభినందనలు తెలియజేసినారు ఈ సందర్భంగా జవ్వాజీ ఆనందరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అటు కేంద్రంలోనూ ఇటు తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని ధీమా మా వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్తూ బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని కోరారు. కుట్ర పూరితంగా రాహుల్ గాంధీ పై మోపిన పరువునష్టం దావా కేసు సుప్రీం కోర్టు తీర్పుతో లిన్యాయం గెలిచింది . బీజేపీ ప్రభుత్వ కుట్రలు చిత్తయ్యాయనిలి తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవ్వాజీ ఆనందరావు డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దోర్నాల రవి మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం జిల్లేపల్లి ప్రసాద్ రావుట్ల పుల్లాచారి తదితరులు పాల్గొన్నారు

## పి ఆర్ సి కమిటీ ని త్వరతగతిన నియమించాలి



ఎర్రుపాలెం ఆగస్టు 8 ప్రజా పాలన ప్రతినిధిస్థానిక ఎర్రుపాలెం జడ్పీహెచ్ స్కూల్ నందు జరుగుతున్న ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ తరగతులలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి యు.ఎస్.పి.సి నాయకులు మంగళవారం మాట్లాడుతూ చాలామంది ఉపాధ్యాయులు కొత్త పెన్షన్ విధానం తో తీవ్రంగా నష్టపోతున్నారని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని వారు కోరారు. జాతీయ విద్యావిధానం కూడా చాలా లోపభూయిష్టంగా ఉందని దానికి కూడా మార్పులు చేసి విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి కృషిచేసే విద్యా విధానాన్ని రూపొందించాలని ఆకాంక్షించారు. పెండింగ్ లో వున్న డి ఎ లను విడుదలచేయాలనీ,పి ఆర్ సి గడువు ముగిసినందున వెంటనే కమిటీని నియమించి,జులై 1 నుండి ఐ ఆర్(ఇంటిరియం రిలీఫ్ )ను ప్రకటించాలని ఎర్రుపాలెం మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్ కల్పించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు ఆగస్టు 12 న ఖమ్మం జిల్లా కేంద్రంలో ర్యాలీ, ధర్నా మరియు సెప్టెంబర్ 1 న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మహా ధర్నా ను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బండారు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఏ కోటేశ్వర రావు, టి పి టి ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ హనుమంతు రావు, ఏ భా వ్సన్, ఎం సూర్య నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి మురళి మోహన్,రాజా రావు, సూరి ,వెంకట కృష్ణ,చిన్ని,సైదా రావు,నాగేశ్వర రావు,రాము,కృష్ణ ప్రసాద్ ,వర రామ లక్ష్మి, పుష్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రైవేటు విద్యా సంస్థల నుండి మంచిర్యాల నియోజకవర్గం బీసీ అభ్యర్థిగా రాపోలు విష్ణు వర్ధన్ రావు



మంచిర్యాల టౌన్, ఆగష్టు 07, ప్రజాపాలన: ప్రైవేటు విద్యా సంస్థల నుండి మంచిర్యాల నియోజకవర్గం బీసీ అభ్యర్థిగా రాపోలు విష్ణు వర్ధన్ రావు కు టిక్కెట్ ఇవ్వాలని తెలంగాణ బహుజన విద్యావంతుల వేదిక నాయకులు అన్నారు. మంగళవారం ఐబీ గెస్ట్ హౌస్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ అత్యధిక బీసీ జనాభా ఉన్న మంచిర్యాల నియోజకవర్గం లో ఈసారి బీసీలకు అసెంబ్లీ సీటు ఇచ్చేందుకు అన్ని రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్న నేపథ్యంలో విద్యా సంస్థల నుండి బీసీ సామాజిక వర్గానికి చెందినవాడు ప్రైవేటు పాఠశాలల సంఘం ట్రస్మా జిల్లా అధ్యక్షులు, ప్రైవేట్ విద్యా సంస్థల జేఏసీ జిల్లా కన్వీనర్ రాపోలు విష్ణువర్ధన్ రావు కు అవకాశం కల్పించాలని కోరారు. త్వరలో అన్ని రాజకీయ పార్టీలను కలిసి రాపోలు విష్ణు వర్ధన్ రావు కు టికెట్ ఇవ్వాలని కోరుతామని అన్నారు. ఒకవేళ ఏ పార్టీ ముందుకు రాకపోయినా మేమందరం ప్రజల మేధావుల విద్యావంతుల బీసీ సంఘాల మద్దతుతో ఇండిపెండెం ట్ గా నిలబెడుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రైవేట్ విద్యా సంస్థలు జేఏసీ కో కన్వీనర్ తెలంగాణ బహుజన విద్యా వంతుల వేదిక నాయకులు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు కస్తూరి పద్మచరణ్ దామెర్ల సిద్ధయ్య డిగ్రీ కళాశాలల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రమణ ట్రస్మా నస్పూర్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి అప్పని తిరుపతి దండేపల్లి మండల అధ్యక్షుడు బొలిశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 13న పిలుపునిచ్చిన మాలల యుద్ధభేరి సభ వాయిదా



హైదరాబాద్ 8 ఆగష్టు ప్రజాపాలన:మాలల యుద్ధభేరి సభ వాయిదా వేస్తున్నట్లువమాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య తెలిపారు. రాష్ట్రంలోని మాలలు మాల అనుబంద కులాల హక్కుల సాధన కోసం మాల ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 13న నిర్వహించ తలపెట్టిన మాలల యుద్ధభేరి సభను అక్టోబర్ రెండో వారంలో నిర్వహిస్తామని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం బంజారాహిల్స్ లోని మాల మహానాడు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూరుగుల వెంకటేశ్వర్లు, మన్నే శ్రీధర్ రావు,పుణ్య భాను ప్రకాష్ లతో కలిసి చెన్నయ్య విలేకరులతో మాట్లాడారు. చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రజా గాయకుడు విప్లవ గళం తెలంగాణ సాధన లో అలుపెరుగని పోరాటం చేసిన గద్దర్ అకాల మరణం అదితర పరిణామాల దృష్ట్యా హాజరు అయిన అందరి సమక్షంలో మాలల యుద్ధభేరి సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. తిరిగి యుద్ధభేరి సభను అక్టోబర్ నెల రెండవ వారంలో నిర్వహిస్తామని సూచన ప్రాయంగా వెల్లడించారు.దీనిని రాష్ట్రంలోని మాలలంతా గమనించాలని చైర్మన్ చెన్నయ్య కోరారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్లు భైండ్ల శ్రీనివాస్, గాజుల నాగరాజు, బంగి ఆనంద్రావు,జి. రామాంజనేయులు, జి కళ్యాణ్,అంబటి శేఖర్, జి కమల్,మౌర్య ఆదర్శ్,తదితరులు పాల్గొన్నారు.

## బాబయ్యకి నివాళులర్పించిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహింపట్నం ఆగస్టు తేదీ 8 ప్రజాపాలన ప్రతినిది :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పోల్కంపల్లి గ్రామంలో ఈట బాబయ్య (వాటర్ మెన్) అనారోగ్యంతో మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్ర హీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఈరోజు పోల్కంపల్లి గ్రామానికి విచ్చేసి పార్థివదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాహాయం అందజేసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వాటర్ మెన్ బాబయ్య మరణం గ్రామానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్స%శీ% అబ్బి గౌడ్ కమలాకర్ రెడ్డి చెరుకూరి రవీందర్, శ్రీనివాస్, ధన్ రాజ్, ప్రవీణ్, రవీందర్, శేఖర్, అరుణ్ , గ్రామ ప్రజలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న పంటలను ప్రభుత్వం కాపాడాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్..




తల్లాడ, ఆగస్టు 8 (ప్రజా పాలన న్యూస్): సాగర్ జలాలను వెంటనే విడుదల చేసి ఈ ఖరీఫ్ పంటకు సరిపడా సాగునీరు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు లేక పంటలు సాగుచేసిన రైతులు అనేకమంది అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. పంట పొలాలు నీరు లేక నెర్రెలు బారి ఎండాకాలన్నీ తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2004 సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 510 అడుగులు ఉన్నప్పుడే సాగునీటిని విడుదల చేశారని, ప్రస్తుతం 515 పైగా నీటిమట్టం ఉన్నప్పటికీ నీరు విడుదలలో ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. రైతులు ఇప్పటికే పంట పొలాలు సాగు చేసుకున్నారని, నీరు లేకపోతే భారీగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే వీటిని గుర్తించి సాగునీరును విడుదల చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఊహించని కాంబినేషన్ తో టిల్లు బాయ్ నెక్ట్స్..!



మన టాలీవుడ్ యూత్ ఆడియెన్స్ లో మంచి అటెన్షన్ ని అందుకున్న యంగ్ హీరోస్ లో "డీజే టిల్లు" తో అదిరే క్రేజ్ ని అందుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ కూడా ఒకడు. మరి సిద్ధూ ఇపుడు ఈ క్రేజీ రైడ్ కి సీక్వెల్ లో నటిస్తుండగా ఈ చిత్రం తర్వాత మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లు తాను చేయబోతున్నాడు. మరి ఇదిలా ఉండగా ఈ టిల్లు బాయ్ లైనప్ పై ఓ ఇంట్రెస్టింగ్ బజ్ ఇప్పుడు తెలుస్తుంది. మన టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ తో సినిమా చేస్తున్నట్టుగా తెలుస్తుంది. అలాగే ఇది ఓ ఊహించని అంశం అయితే ఈ చిత్రానికి ఏస్ మ్యూజిక్ డైరెక్టర్ హరీష్ జై రాజ్ సంగీత అందించే అవకాశం ఉందని తెలుస్తుంది. దీనితో ఆరెంజ్ తర్వాత భాస్కర్ హరీష్ జైర్ రాజ్ కాంబినేషన్ మళ్ళీ రిపీట్ అవుతుండగా అందులోని ఈ యంగ్ హీరోతో సినిమా అంటే ఈ ప్రొసిడింగ్స్ మంచి ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తున్నాయి. మరి దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.

## "బిజినెస్ మేన్" తో "ఖుషి" ట్రీట్.!







ప్రస్తుతం మన టాలీవుడ్ దగ్గర ఉన్న క్రేజీ రీ రిలీజ్ చిత్రం ఏదన్నా ఉంది అంటే ఆ చిత్రం సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా మాస్ దర్శకుడు పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో తెరకెక్కించిన సాలిడ్ గ్యాంగ్ స్టర్ డ్రామా "బిజినెస్ మేన్" అని చెప్పాలి. మరి క్రేజీ హైప్ తో ఉన్న ఈ చిత్రాన్ని అయ్యితే గ్రాండ్ రీ రిలీజ్ కి ప్లాన్ చేసుకోగా లేటెస్ట్ గా అయితే ఓ ఇంట్రెస్టింగ్ బజ్ ఈ సినిమాపై వినిపిస్తుంది.మరి ఈ చిత్రంతో అయితే టాలీవుడ్ లేటెస్ట్ చిత్రం "ఖుషి" ట్రైలర్ అయితే అటాచ్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. యంగ్ హీరో విజయ్ దేవరకొండ అలాగే స్టార్ హీరోయిన్ సమంత కాంబినేషన్ లో దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ చిత్రం ట్రైలర్ ని మేకర్స్ ఈ ఆగస్ట్ 9న రిలీజ్ చేస్తున్నట్టుగా అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే.మరి ఈ ట్రైలర్ ని అయితే తెలుగు స్టేట్స్ లో బిజినెస్ మేన్ స్క్రీన్ అవుతున్న థియేటర్స్ లో ఖుషి ట్రైలర్ ట్రీట్ ఇవ్వబోతుంది అని చెప్పాలి. మరి విజయ్ మహేష్ బాబుకి పెద్ద ఫ్యాన్ అని తెలిసిందే. ఇప్పుడు తన అభిమాన హీరో బర్త్ డే తో అయితే ఇలా ట్రైలర్ ని ప్లాన్ చేసుకున్నాడు అని చెప్పాలి.

## ఉస్తాద్ భగత్ సింగ్.. ఆగేది లేదు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ దర్శకత్వంలో మొదలైన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఊహించిన విధంగా మధ్యలో చాలా సార్లు నిలిచిపోయింది. ఈ సినిమా స్క్రిప్టి దశలోనే అనేక రకాల మార్పులతో ఆలస్యం అయింది. ఇక మొత్తానికి హరీష్ శంకర్ చాలా హడావిడిగానే సినిమా షూటింగ్ స్టార్ట్ చేసినప్పటికీ కూడా మళ్లీ పవన్ కళ్యాణ్ ఎప్పటిలానే రాజకీయలలో బిజీ అయిపోయి సినిమాను కాస్త పక్కన పెట్టాల్సి వచ్చింది. ఇక పవన్ కేవలం ఇప్పుడు ఓజి సినిమా పైన ఎక్కువగా ఫోకస్ చేస్తూ ఉన్నాడు అని కూడా కథనాలు రావడంతో ఉస్తాద్ భగత్ సింగ్ కూడా ఆగిపోతుందేమో అని అనేక రకాల గాసెప్స్ కూడా వచ్చాయి. అయితే ఈ సినిమాపై ఇలాంటి కథనాలు వైరల్ అవుతున్న సమయంలోనే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ యెర్నేని క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఉస్తాద్ భగత్ సింగ్ అసలు ఏమాత్రం ఆగిపోలేదు అనే త్వరలోనే ఇది సరైన ట్రాక్లో ముందుకు సాగుతుంది అని ఒక మాటలోనే తేల్చేశారు. ఇక ఈ యాక్షన్ త్రిల్లింగ్ సినిమా తప్పకుండా సంక్రాంతికి తీసుకువచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. అంతేకాకుండా ఒకవేళ అప్పుడు కుదరకపోతే సినిమాను వీలైనంత త్వరగా సమ్మర్లో అయినా విడుదల చేస్తామని నిర్మాత ఒక వివరణ అయితే ఇచ్చారు. మొత్తానికి ఉస్తాద్ భగత్ సింగ్ ఫ్యాన్స్ కు అయితే గుడ్ న్యూస్ వచ్చినట్లు అయింది. ఇక ఈ సినిమాలో పొలిటికల్ సెటైర్స్ చాలా పవర్ఫుల్ గా ఉండబోతున్నాయి అని ఇటీవల హరీష్ శంకర్ కూడా ఒక హింట్ అయితే ఇచ్చాడు. ఇక హరీష్ శంకర్ కూడా పవన్ కళ్యాణ్ తో సినిమాను తొందరగా పూర్తి చేయాలని అనుకుంటున్నాడు. ఇటీవల ప్రత్యేకంగా వెళ్లి పవన్ కళ్యాణ్ తో మాట్లాడిన హరీష్ శంకర్ ఒక ప్లాన్ గురించి కూడా చెప్పాడట. వారాహి యాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సినిమా షూటింగ్ పూర్తి చేద్దామని ముందు ఒక కీలకమైన షెడ్యూల్ కోసం మాత్రం పది రోజుల డేట్స్ ఇస్తే చాలు అని హరీష్ శంకర్ చాలా సింపుల్ ప్లాన్ గురించి చెప్పాడట. దీంతో పవన్ కళ్యాణ్ కూడా అందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇక ఈ సినిమాను 2024 ఎన్నికల కంటే ముందుగానే విడుదల చేయాలి అని అనుకుంటున్నారు.

## పిచ్చుక మీద బ్రహ్మాస్త్రమా.. ఇండస్ట్రీపై పడతారేంటి?



బాబీ దర్శకత్వంలో చిరంజీవి – రవితేజ నటించిన చిత్రం "వాల్తేరు వీరయ్య'' సినిమా కొన్ని థియేటర్లలో 200 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా... చిత్రబృందమంతా వేడుక చేసుకుంది. ఈ సందర్భంగా మైకందుకున్న చిరంజీవి సంచలన వ్యాఖ్యలు చేశారు. అవును... ప్రత్యేకంగా ఎవరినైనా ఉద్దేశించి అంటున్నారనే విషయంలో పూర్తి స్పష్టత లేనప్పటికీ... తాజాగా ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... "యాక్టర్ల రెమ్యునరేషన్ పై ప్రభుత్వాలు ఎందుకు మాట్లాడతాయి. మీలాంటి వాళ్ల ప్రత్యేక హోదా గురించి, రోడ్ల నిర్మాణం, ప్రాజెక్టులు, ఉద్యోగ–ఉపాధి అవకాశాల గురించి ఆలోచించాలి'' అని అన్నారు చిరంజీవి."పేదవారి కడుపునింపే దిశగా ఆలోచించాలి.. అలా చేస్తే అందరూ మీకు తలవంచి నమస్కరిస్తారు. అంతేగానీ, పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లాగా సినీ పరిశ్రమపై పడతారేంటి.." అని చిరంజీవి స్పందించారు. అనంతరం వాల్తేరు వీరయ్య చిత్ర విజయం తనకెంతో సంతోషాన్నిచ్చిందని చెప్పిన చిరు... ఒకప్పుడు సినిమాలు 100, 175, 200 రోజులు ఆడేవని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు.. రెండు వారాలే ఆడుతున్నాయని.. ఇలాంటి నేపథ్యంలో వాల్తేరు వీరయ్య 200 రోజులు ప్రదర్శిచడం ఆనందంగా ఉందని చిరంజీవి అన్నారు. ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్ లో కలిపి, అనంతరం కేంద్రమంత్రిగా పనిచేసిన చిరంజీవి.. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాలకు మాత్రమే పరిమితమవుతున్న సంగతి తెలిసిందే. అయితే పవన్ కళ్యాణ్ పై మంత్రి అంబటి చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చే క్రమంలోనే చిరు ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే చిరంజీవి తమ్ముడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ మీటింగ్ లో.. రోజుకు తన సినిమా రెమ్యూనరేషన్ రెండు కోట్ల అని చెప్పిన సంగతి తెలిసిందే. దీంతో... "బ్రో'' సినిమా రెమ్యునరేషన్ ఎంతో కూడా చెప్పమంటూ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవి ఈ వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ గా మారింది.

## "గేమ్ చేంజర్" లో ఈ ఎపిసోడ్స్ మరింత పవర్ఫుల్ గా?





గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఇప్పుడు మావెరిక్ దర్శకుడు శంకర్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం "గేమ్ చేంజర్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ భారీ చిత్రం షూటింగ్ అలా కొనసాగుతూ వస్తుంది. ఇక ఇప్పటికీ చిత్రం శంకర్ మార్క్ సాలిడ్ పొలిటికల్ డ్రామా అని కన్ఫర్మ్ కాగా ఈ చిత్రంలో మెయిన్ గా రామ్ చరణ్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ కోసం అంతకంతకు క్రేజీ హైప్ ఇప్పుడు నెలకొంది. ఈ పర్టిక్యులర్ సీక్వెన్స్ మాత్రం సినిమాలో చాలా పవర్ ఫుల్ గా చాలా ప్రభావవంతంగా ఉంటుంది అని తెలుస్తుంది. అలాగే చరణ్ అప్పన్న అనే సాధారణ పౌరుడి పాత్ర నుంచి ఓ శక్తివంతమైన లీడర్ గా మారే సీక్వెన్స్ లు గూస్ బంప్స్ ఇచ్చే లెవెల్లో శంకర్ ఎలివేట్ చేస్తున్నారని టాక్. అసలు సినిమాకే ఈ పర్టిక్యులర్ సీక్వెన్స్ బిగ్గెస్ట్ ఎసెట్ గా నిలుస్తుంది అని సమాచారం. మరి కాస్త లేట్ అయినా సరే శంకర్ మరియు రామ్ చరణ్ లు నుంచి ఓ గుర్తుండిపోయే సెన్సేషనల్ సినిమా రాబోతుంది అని చెప్పాలి.

## వేదళం రీమేక్.. పవన్ అప్పుడే ఇలా..



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం బోళా శంకర్. ఈ సినిమా మరో మూడు రోజుల్లో ప్రేక్షకుల ముందుకకు రానుంది. ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల ట్రైలర్ విడుదల చేయగా, అది ఆకట్టుకుంటోంది. అయితే, ఈ మూవీ వేదాళం రీమేక్ అనే విషయం అందరికీ తెలిసిందే. రీమేక్ మూవీ కదా అని చాలా మందిలో కొంత భయం అయితే ఉంది. అయితే, డైరెక్టర్ మెహర్ రమేష్ రీమేక్ ఛాయలు కనపడకుండా జాగ్రత్త పడ్డాడని, అసలు రీమేక్ మూవీ చూశామనే భావన కూడా కలగదు అని మూవీ టీమ్ చెబుతోంది. మూవీ చూసిన తర్వాత ప్రేక్షకులే చెబుతారు. ఈ సంగతి కాసేపు పక్కన పెడితే, ఈ మూవీ గురించి తాజాగా ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. దాని ప్రకారం ఈ మూవీని మొదట పవన్ రీమేక్ చేయాలని అనుకున్నాడట. అనుకోవడమే కాదు, ఏకంగా మూవీని మొదలుపెట్టారట కూడా. అయితే, ఏవో కారణాల వల్ల ఈ మూవీ పట్టాలెక్కలేదు. అయితే, అప్పుడు మూవీని మొదలుపెట్టినప్పుడు పూజా కార్యక్రమాలు చేయగా, దాని ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. దీంతో, పవన్ చేయాల్సిన సినిమా ఇప్పుడు చిరు చేతికి వచ్చింది అని అందరూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ సినిమాని తమిళ దర్శకుడు ఆర్టీ నీసన్ 2016లో పవన్ తో ఈ సినిమా తీయాలని అనుకున్నారు. కానీ నిర్మాత ఏఎం రత్నం కి ఏవో ఆర్థిక సమస్యలు తలెత్తడంతో, అప్పట్లో ఈ మూవీ పూజ దగ్గరే ఆగిపోయింది. పవన్ అప్పుడు మొదలుపెట్టగా, ఇప్పుడు చిరు దానిని పూర్తి చేసి, విడుదలకు రెడీ అవ్వడం విశేషం. ఇదిలా ఉండగా, బోళా శంకర్ ఆగస్టు 11న థియేటర్స్ లోకి రానుంది. ఈ మూవీలో చిరంజీవి సరసన తమన్నా నటిస్తోంది. ఇక కీర్తి సురేష్ ది ఈ మూవీలో చాలా కీలక పాత్ర. ఆమె చిరు కి చెల్లెలిగా కనపడనుంది. అసలు ఈ సినిమాకి అన్న, చెల్లెలి అనుబంధమే అసలు కీ పాయింట్. వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు విపరీతంగా ఆకట్టుకుంటాయని తెలుస్తోంది. మరి, ఈ రీమేక్ చిత్రంతో మెహర్ రమేష్ అందరినీ ఎలా మెప్పిస్తాడో చూడాలి.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వాములు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989